జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 4 సంచిక 276 | హైదరాబాద్, జులై 26 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## రామప్పకు యునెస్కో గుర్తింపు ఇలా..



హైదరాబాద్, జులై 25, ప్రజాపాలన ప్రతినిధి:ఎట్టకేలకు రామప్ప ఆలయానికి అంతర్జాతీయ ఖ్యాతి లభించింది. కాకతీయుల కళావైభవాన్ని చాటిన ఆలయాన్ని ఆదివారం యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. వారసత్వ కట్టడాల విశిష్టతల పరిశీలన కోసం ఉద్దేశించిన ప్రపంచ హెరిటేజ్ కమిటీ 44వ సమావేశం చైనాలోని ఫ్యూజులో ఈ నెల 16న ప్రారంభమైంది. గతేడాది జూన్‌లోనే ఈ సమావేశం జరగాల్సి ఉన్నా.. కరోనా కారణంగా వాయిదా పడింది. ఆదివారం జరిగిన సమావేశంలో 2020, 21 సంవత్సరాలకు గాను.. ప్రపంచ వ్యాప్తంగా 42 వారసత్వ కట్టడాలు.. యూనెస్కో పరిశీలనకు ఎంపికవగా.. భారత్ నుంచి 2020 సంవత్సరానికి రామప్పకు ప్రపంచస్థాయి ఖ్యాతి లభించింది.

## యునెస్కో గుర్తింపుపై కేసీఆర్ హర్షం



హైదరాబాద్,జులై 25, ప్రజాపాలన ప్రతినిధి: ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి ప్రపంచ వారసత్వ కట్టడం (వరల్డ్ హెరిటేజ్ సైట్)గా యునెస్కో గుర్తింపు దక్కడం పట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. యునెస్కో గుర్తింపు కోసం సహకరించిన కేంద్రానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. భారత్‌కు మద్దతు తెలిపిన యునెస్కో సభ్య దేశాలకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ వారసత్వ కట్టడంగా రామప్ప ఆలయానికి గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులను అభినందించారు. కాకతీయ రాజులు అత్యంత సృజనాత్మకంగా ఆలయాలు నిర్మించారు. కాకతీయ శిల్పకళా నైపుణ్యం దేశంలోనే ప్రత్యేకమైంది. తెలంగాణ చరిత్ర, సంస్కృతి పూర్వ వైభవానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. రామప్ప ఆలయానికి ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు లభించడం పట్ల మంత్రి కేటీఆర్ సైతం ఆనందం వ్యక్తం చేశారు.

## చెంగిచెర్లలో ద్విజ ఫిట్నెస్ సెంటర్ ప్రారంభించిన స్నేహ గ్రూప్స్ చైర్మన్ డా.కటికల శివభాగ్యా రావు





మేడిపల్లి, జులై25 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్ల 3వ డివిజన్ ఎంఎల్‌ఆర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ద్విజ ఫిట్నెస్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా స్నేహ టీవీ, మాస్టర్ కీ టీవీ, ప్రజాపాలన దినపత్రికల చైర్మన్ డాక్టర్ కటికల శివభాగ్యా రావు ఫిట్నెస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ భాగ్యా రావు మాట్లాడుతూ శారీరక దృఢత్వంతో పాటు మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి ఫిట్నెస్ సెంటర్లు దోహదపడతాయని తెలిపారు. ప్రస్తుత కరోనా కష్ట కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పైన శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చెంగిచెర్లలో అత్యాధునిక పరికరాలతో పాటు అనుభవజ్ఞులైన కోచ్ లతో ద్విజ ఫిట్నెస్ సెంటర్ ను ప్రారంభించినట్లు నిర్వాహకులు పివి రమణ, అభిలాష్ తెలిపారు. చెంగిచెర్లలోని 20 కాలనీల ప్రజలకు ఈ ఫిట్నెస్ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారి రాచకొండ క్రైమ్ డీసీపీ కె వైట్క గిరి, బోడుప్పల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, సుమన్ నాయక్, టీఆర్ఎస్ నాయకులు చామకూర భద్రారెడ్డి, కొత్త రవి గౌడ్, కొత్త గోపాల్ గౌడ్, యాప్రాల్ కార్పొరేటర్ కుతాడి శ్రీకాంత్, జిహెచ్ఎంసి సీఎంఓఎచ్ డాక్టర్ కె పద్మజా,డాక్టర్ ఎస్ రాధాకృష్ణ, పిజి సుదర్శన్, ఎంఎల్‌ఆర్ కాలనీ అధ్యక్షులు వి సుధాకర్, పిఎస్ చౌదరి, కోచ్ ప్రదీప్ పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీ..

### మొదటగా ఎక్కడినుండంటే?

హైదరాబాద్,జులై 25, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రేపు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయనుంది. ప్రజాప్రతినిధులు జిల్లాలోని ఆయా చోట్ల లబ్ధిదారులకు రేషన్‌కార్డులను అందించి రూ. 14 కోట్ల విలువైన బియ్యాన్ని సైతం పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కొత్త కార్డుల జారీతో రాష్ట్రవ్యాప్తంగా 8.65 లక్షల మంది లబ్ధిదారులకు అదనంగా 5,200 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఏడాదికి ఇందుకోసం ప్రభుత్వం రూ. 2,766 కోట్లను వెచ్చించనుంది.



## ఆ ముగ్గురు తప్ప..

### రెండో రోజు ఇండియాకు నిరాశే

టోక్యో: ఒలింపిక్స్‌లో ఆదివారం ఇండియాకు నిరాశ తప్పలేదు. బ్యాడ్మింటన్‌లో సింధు, బాక్సింగ్‌లో మేరీ కోమ్, టేబుల్ టెన్నిస్‌లో మనికా బాత్రా తప్ప మిగతా వాటిలో మన వాళ్లు దారుణంగా విఫలమయ్యారు. ఆదివారం రెండు మెడల్ ఈవెంట్స్‌లోనూ ఇండియన్స్ కనీసం ఫైనల్స్‌కు చేరుకోలేకపోయారు. బాక్సింగ్, టేబుల్ టెన్నిస్‌లలో మిశ్రమ ఫలితాలు రాగా.. షూటింగ్, హాకీ, టెన్నిస్‌లలో దారుణమైన ఫలితాలు వచ్చాయి.

ఆ ముగ్గురే హిట్

ఇండియా తరఫున రెండో రోజు బ్యాడ్మింటన్‌లో పీవీ సింధు శుభారంభం అందించింది. తొలి రౌండ్ మ్యాచ్‌లో ఆమె ఇజ్రాయెల్ ప్లేయర్ సెనియా పొలికర్‌పై 21-7, 21-10 (మిగతా 2లో..)




**ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)**

అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)

(A Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004

https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !

జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**ప్రధాన ఆశయాలు**

**సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.

ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.

అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది

Page No. 2

ఆశయాలు

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

1. చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
2. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI ACT) పరిధిలో ఉంచుట.
3. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
4. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
5. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు /రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
6. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
7. భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి,
8. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వా ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
9. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
10. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేధించుట.
11. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
12. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
13. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌళిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
14. భూమిలేని ముస్లింలకు, కిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
15. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
16. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
17. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
18. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
19. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

**అసక్తి ఉన్నవారు సంప్రదించగలరు**

Central Working Committee Members :

జె.బి. రాజు బహుజన IIS-vrs, డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ, ఆరెపల్లి రాజేందర్, డా॥ పి. పరమ శివన్, Sn. ప్రొ॥ ఆర్. శ్యామ్ సుందర్, నేరేళ్ళ కోటేశ్వరరావు

Sn. ప్రొ॥ డా॥ ఎన్. వెంకటేశ్వర్లు, డా॥ పెద్దపల్లి అప్పారావు, నిశాంత్ బహుజన, ఆల్‌మెన్ రాజు, గుంజ నరసింహా రావు, ఉప్పు సత్యనారాయణ

యం. పద్మ శర్మ, దూలపల్లి వాణి, జి. గంగయ్య, దాసరి జాన్, నాగుల శ్రీనివాస్ యాదవ్, డి. దేవాదాస్

కొలా జనార్ధన్, నమ్మి అప్పారావు, అమిరిశెట్టి శ్రీధర్, అయినవిల్లి వివిఎస్ నారాయణ, పుట్టపల్లి కబీర్ మేరీ హెల్డెన్, డా॥ పెద్దపల్లి అప్పారావు, డి. గోవర్ధన్

నేషనల్ కన్వీనర్: Sn డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS-vrs

Former Deputy Commissioner of Income Tax

జై భీమ్... జై ఫూలే... జై భారత్

RSVP : 9640134556

### ఆ ముగ్గురు తప్ప..

## రెండో రోజు ఇండియాకు నిరాశే

(మొదటిపేజీ తరువాయి)

తేడాతో ఈజీగా గెలిచింది. ఇక టేబుల్ టెన్నిస్‌లో మనికా బాత్రా సంచలనం సృష్టించింది. రెండో రౌండ్‌లో 20వ సీడ్ ఉక్రెయిన్ ప్లేయర్ పెసోట్స్కాపై 4-3 గేమ్స్ తేడాతో విజయం సాధించింది. తొలి రెండు గేమ్‌లను కోల్పోయినా కూడా మనికా అద్భుతంగా పోరాడి 3, 4తోపాటు 6, 7 గేమ్స్‌లో గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.

గంట పాటు హొరాహొరీగా సాగిన ఈ మ్యాచ్‌లో 4-11, 4-11, 11-7, 12-10, 8-11, 11-5, 11-7 తేడాతో మనికా బాత్రా గెలిచింది. అటు బాక్సింగ్‌లో మేరీ కోమ్ శుభారంభం చేసింది. రౌండ్ ఆఫ్ 32లో మహిళల 51 కేజీల ఫ్లై వెయిట్ కేటగిరీ రౌండ్ ఆఫ్ 32లో విజయం సాధించింది. ఆదివారం డొమినికాకు చెందిన హెర్నాండెజ్ గార్సియా మిగులినాతో జరిగిన బౌట్‌లో 4:1 తేడాతో గెలిచి రౌండ్ ఆఫ్ 16లో అడుగుపెట్టింది. మూడు రౌండ్లలోనూ మేరీ కోమ్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది.

వీటిలో నిరాశ తప్పలేదు

ఆదివారం ఉదయాన్నే జరిగిన10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మను బాకర్, యశస్వి దేశ్వాల్ ఫైనల్ చేరడంలో విఫలమయ్యారు. బాకర్ 12, యశస్వి 13వ స్థానంతో సరిపెట్టుకున్నారు. అటు పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో భారత షూటర్లు దీపక్ కుమార్ 26, డీఎస్ పన్వర్ 32 స్థానాలకే పరిమితమయ్యారు.

ఇక టెన్నిస్‌లో సానియా, అంకితా రాణా జోడీ తీవ్రంగా నిరాశ పరిచింది.

# యడ్డీ భారంగా మారరా...?



బెంగళూర్, జులై 25, ప్రజాపాలన ప్రతినిధి: యడ్యూరప్పకు ముఖ్యమంత్రి పదవి అచ్చిరాలేదనే చెప్పాలి. ఇప్పటికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి అర్ధాంతరంగా దిగిపోయారు. మరోసారి యడ్యూరప్ప రాజీనామా చేయక తప్పేట్లు లేదు. దీంతో ఐదు సార్లు తాను ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి మధ్యలోనే యడ్యూరప్ప దిగిపోవాల్సి వస్తుంది. యడ్యూరప్ప మరికొద్ది రోజుల్లోనే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే ఈయన కంటే దురదృష్టవంతుడు మరొకరు ఉండరు. కర్ణాటక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకూ పందొమ్మిది సార్లు ఎన్నికలు జరిగాయి. అయితే పూర్తికాలం కర్ణాటకలో ముఖ్యమంత్రిగా కొనసాగింది కొద్ది మంది మాత్రమే. చివరిగా కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా సిద్దరామయ్య ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగారు. యడ్యూరప్ప మాత్రం అధికారం చేపట్టిన ప్రతిసారీ ఏదో ఒక అవినీతి ఆరోపణలు రావడం, పదవి నుంచి దిగిపోవడం సాధారణంగా మారింది. యడ్యూరప్ప పూర్తికాలం ఎప్పుడూ ముఖ్యమంత్రిగా కొనసాగలేకపోయారు. నిజానికి భారతీయ జనతా పార్టీ జెండాను దక్షిణాదిన నిలిపింది యడ్యూరప్ప మాత్రమే. ఆయన సామాజికవర్గం పరంగా బలమైన నేత కావడంతో ఇక్కడ బీజేపీ తన ఉనికిని చాటుకోగలిగింది. 2006లోనూ బీజేపీ, జేడీఎస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడినా అప్పట్లో జేడీఎస్ మద్దతు వెనక్కు తీసుకోవడంతో యడ్యూరప్ప ప్రభుత్వం కుప్ప కూలిపోయింది. మరోసారి ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో రాజీనామా చేయాల్సి వచ్చింది. 2018 ఎన్నికల్లో బీజేపీ అతి పెద్ద మెజారిటీ రావడంతో యడ్యూరప్ప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి బలం లేక ఐదు రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇప్పుడు తాజాగా యడ్యూరప్ప మరోసారి రాజీనామా చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆరోగ్యం సరిగా లేకపోవడం, పార్టీ నుంచి వత్తిడులు రావడంతో ఆయన పదవి నుంచి తప్పుకోవడం అనివార్యమైంది. యడ్యూరప్ప కుమారుల జోక్యం, వారి పై అవినీతి ఆరోపణలు రావడం, యడ్యూరప్పకు 70 ఏళ్లు దాటడంతో రాజీనామా చేయాలని హైకమాండ్ కోరింది. దీనికి యడ్యూరప్ప కూడా సిద్దమయ్యారు. అయితే తమ కుమారులకు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ భాగస్వామ్యులను చేయాలని షరతు విధించారు. మొత్తం మీద యడ్యూరప్ప ముఖ్యమంత్రిగా పూర్తికాలం ఎప్పుడూ కొనసాగలేకపోయారు.

# షర్మిలకు క్రేజ్ తగ్గుతోందా..?

హైదరాబాద్, జులై 25, ప్రజాపాలన ప్రతినిధి: :తెలంగాణలో రాజన్న రాజ్య స్థాపనే లక్ష్యంగా వైఎస్సార్ తెలంగాణ పార్టీని లాంఛనంగా ప్రకటించారు ఆ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల. సంక్షేమం, స్వయం సమృద్ధి, సమానత్వమే ఎజెండాగా ఆమె ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా నిరుద్యోగ సమస్యపై ప్రతి మంగళవారం నిరుద్యోగ నిరాహార దీక్ష చేపట్టేందుకు ఆమె పూనుకున్నారు. వచ్చే వారంలో పోడు సమస్యలపై కూడా పోరాటం చేసేలా ఆమె ప్లాన్ చేసుకున్నారు. అయినా ప్రజల మన్ననలు మాత్రం ఆమె పొందలేకపోతున్నారు. నిరుద్యోగ యువత కోసం నిరాహారదీక్ష చేపడుతున్నా పట్టుమని 50 మంది రావడంలేదు. దీంతో రాజకీయవర్గాల్లో షర్మిలకు క్రేజ్ తగ్గిందనే టాక్ వినిపిస్తోంది. ఇక జిల్లాల పర్యటనల్లోనూ పార్టీ నాయకులు తప్పా ఎక్కడా పెద్దగా ఆదరణ కరువైనట్లు తెలుస్తోంది. జన సమీకరణలో నేతలు ఫెయిల్ అవడంపై షర్మిల మండిపడినట్లు తెలుస్తోంది. ఇటీవల పార్టీ ఆవిర్భావం నాడు కూడా షర్మిల ఈ విషయంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పార్టీ పెడతానని ప్రకటించిన నాటి నుంచి షర్మిల అన్ని జిల్లాలకు చెందిన వైఎస్సార్ అభిమానులు, నాయకులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఆ సమయంలో తెగ హడావుడి చేసిన నేతలు సైతం క్రమంగా లోటస్ పాండ్ కు రావడం తగ్గించేశారు. అయితే ఇందుకు మూస పద్ధతిలో కొనసాగుతున్న షర్మిల ప్రసంగాలే కారణంగా చెబుతున్నారు కొందరు నేతలు. గతంలో పలుమార్లు తెలంగాణ యాసను అనుకరించేందుకు షర్మిల ప్రయత్నించినా పెద్దగా వర్కవుట్ అయినట్లుగా కనిపించడంలేదు. తెలంగాణ ప్రజలను ఆకట్టుకోవాలంటే ఈ విధానం సరిపోదని పలువురు నేతలు భావిస్తున్నారు. దీనికి తోడు ఆమె ప్రతీ మీటింగ్‌లో చెప్పే అంశాలనే తిరిగి మరో మీటింగ్‌లోనూ చెప్పడం వల్ల కూడా కొంత మైనస్ అవుతున్నట్లు వారు చెబుతున్నారు. దీనివల్ల పార్టీలో చేరేవారి సంగతి పక్కన పెడితే దూరమయ్యే వారే అధికమవుతారనే ప్రచారం జరుగుతోంది. పార్టీ ఆవిర్భావం సమయంలోనూ ఇతర పార్టీలకు చెందిన పలువురు కీలక నేతలు చేరుతారని చెప్పి చివరకు ఉసూరుమనిపించారు. వైఎస్సార్ టీపీ అధినేత్రి షర్మిలను నాయకులు, వైఎస్సార్ అభిమానులు 'షర్మిలమ్మ' అని పిలవాలని ఆమెకు అత్యంత సన్నిహితంగా ఉండే నేతలు ఆదేశించినట్లుగా తెలుస్తోంది. అలా పిలవడం హుందాతనానికి నిదర్శనంగా లోటస్ పాండ్ వర్గీయులు భావిస్తున్నట్లు సమాచారం. ఇది ఇక్కడి ప్రజలకు ఏమాత్రం సెట్ అవ్వదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. షర్మిల ఎంచుకునే సబ్జెక్ట్ కూడా పెద్దగా జనాలకు చేరువకావడం లేదని తెలుస్తోంది. అందుకే నిరుద్యోగ యువత కోసం ప్రతి మంగళవారం నిరాహార దీక్షకు పూనుకున్నా.. పెద్దగా ఆసక్తి కనబరచడంలేదని సమాచారం. ఏపీ ముఖ్యమంత్రి జగన్ వైఖరి కూడా ఇలాగే ఉండేదని, సీఎంగా లేని సమయంలోనూ ఎంత ఆత్మీయులైనా సరే.. సర్ అని పిలవాల్సిందేనని ఆదేశించేవారని విశ్లేషకులు చెబుతున్నారు. వైఎస్సార్ టీపీ అధినేత్రి షర్మిల చేపడుతున్న జిల్లాల పర్యటనల్లో జనం పెద్దగా ఆదరించడంలేదనట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి




ఆమెతో వెళ్లే నాయకులు మినహా కనీసం 50 మంది కూడా రావడంలేదు. నిరుద్యోగ సమస్యపై ప్రభుత్వంతో పోరాడుతున్నా ఇంత తక్కువ జనం రావడం ఆమెకు ఆందోళన కలిగించే అంశంగా మారింది. నిరుద్యోగ సమస్య కాబట్టి కనీసం యువకులు కూడా రాకపోవడం గమనార్హం. జనసమీకరణలో నేతలు సైతం ఫెయిలైనట్లుగా తెలుస్తోంది. దీనికి తోడు పార్టీలో సరైన గుర్తింపు లేక కూడా నేతలు చురుకుగా పనిచేయకపోవడానికి కారణంగా తెలుస్తోంది. పార్టీ ఏర్పాటు సమయంలో వైఎస్సార్ టీపీలో చేరికలపై తొలుత భారీ ఎత్తున ప్రచారాలు జరిగాయి. వైఎస్సార్ అభిమానులు, నాయకులు, రెడ్డి వర్గీయులు, దళిత వర్గానికి చెందిన నాయకులంతా వైఎస్సార్ టీపీకి క్యూ కడుతారనే ఊహాగానాలు వెల్లువెత్తాయి. పార్టీ ఆవిర్భావం రోజున కూడా ఎంతో మంది నేతల చేరికలుంటాయని లోటస్ పాండ్ వర్గీయులు ప్రచారం చేశారు. ఆ రోజు చేరే వారికి ఆవిర్భావ వేదికల్లోనే కండువాలు కప్పాలని తొలుత నిర్ణయించారు. అయితే షర్మిల బేగంపేట నుంచి ర్యాలీగా జేఆర్‌సీ కన్వెన్షన్ కు వచ్చిన సమయం లోనూ, హాల్ లోనూ తక్కువ జనం రావడంపై నేతలపై మండిపడినట్లు తెలుస్తోంది. అందుకే ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికి కూడా ఆ పార్టీలో గతంలో చేరిన నేతలు తప్పా కొత్తగా చేరికలు మాత్రం జరగడం లేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే షర్మిల రాజకీయ భవిష్యత్ అంధకారంలోకి వెళ్లే ప్రమాదముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## టీ కాంగ్రెస్ సీనియర్లలో అసహనం

హైదరాబాద్, జులై 25, ప్రజాపాలన ప్రతినిధి:కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి మామూలే. ఎప్పుడూ అది మండుతూనే ఉంటుంది. హైకమాండ్ ఎన్ని సూక్తులు చెప్పినా అసంతృప్తి మాత్రం ఆగదు. అది కాంగ్రెస్ నైజం. తాజాగా రేవంత్ రెడ్డిని పీసీసీ చీఫ్ గా నియమిస్తూ హైకమాండ్ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని పైకి నేతలు ఆమోదించినట్లే కనపడుతున్నా లోలోపల మాత్రం కోపంతో రగిలిపోతున్నారు. ప్రధానంగా జీవన్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క లాంటి నేతలు రేవంత్ రెడ్డికి దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ లో ఎంతో మంది సీనియర్ నేతలు ఉన్నప్పటికీ వారిని కాదని మూడున్నరేళ్ల క్రితం పార్టీ కండువా కప్పుకున్న రేవంత్ రెడ్డికి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చారు. ఆయన సమర్థతపై హైకమాండ్ అంత నమ్మకం ఉంచింది. దీనిని సీనియర్ నేతలు సహించలేకపోతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకపోయినా తాము పార్టీనే నమ్ముకుని ఉన్నా సీనియారిటీని కూడా హైకమాండ్ ను పరిగణనలోకి తీసుకోలేదన్న ఆగ్రహం వారిలో ఉంది. వీరిలో జీవన్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు. మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సయితం రేవంత్ రెడ్డికి సహకారం అందించే పరిస్థితి లేదు. రేవంత్ రెడ్డిపై టీడీపీ ముద్ర ఉందని, ఓటుకు నోటు కేసులో అధికార పార్టీ నేతలు చేసే విమర్శలకు సయితం కౌంటర్ ఇచ్చే పరిస్థితుల్లో లేమని వారు ఇప్పటికే హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. రేవంత్ పై ఈ విమర్శలకు కనీసం ఒక్క నేత కూడా స్పందించలేదు. జీవన్ రెడ్డిని పీసీసీ చీఫ్ చేయాలని తొలుత భావించింది. కానీ సాగర్ ఉప ఎన్నికల తర్వాత ఆలోచనను మార్చుకుంది. తనకు చీఫ్ పదవి కావాలని ఎవరు కోరారని? వారే అంతా ప్రచారం చేసి చివరి నిమిషంలో ఇలా చేస్తారా? అని ఆయన ఆగ్రహంతో ఉన్నారు. రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారానికి కూడా హాజరుకాలేదు. రేవంత్ రెడ్డి గతంలో టీడీపీలో ఉన్న నేతలకు ప్రాధాన్యత ఇస్తున్నారని మల్లు భట్టి విక్రమార్క భావిస్తున్నారు. తనకు పార్టీలో ప్రత్యర్థి అయిన రేణుకా చౌదరిని యాక్టివ్ చేయాలన్న రేవంత్ రెడ్డి ప్రయత్నాన్ని మల్లు భట్టి విక్రమార్క తిప్పి కొట్టాలని చూస్తున్నారు. మొత్తం మీద రేవంత్ రెడ్డి పైకి కన్పిస్తున్నంత కంఫర్ట్ గా లేరు. మరి రాబోయే రోజుల్లో రేవంత్ కు సొంత పార్టీ నేతల నుంచే ఇబ్బందులు తలెత్తే అవకాశముంది.

# మండుతున్న ధరలు...

నల్గొండ,జులై 25, ప్రజాపాలన ప్రతినిధి:ఓవైపు అన్‌సీజన్..ఇంకో వైపు కరోనా ఎఫెక్ట్..వెరసి హౌల్ సేల్ మార్కెట్‌లోనే కూరగాయల రేట్లు భగ్గుమంటున్నాయి. బహిరంగ మార్కెట్‌లో హడలెత్తిస్తున్నాయి. టమాట రేటు సెన్సెక్స్ సూచీగా పైపైకి పరుగులు తీస్తున్నది. పచ్చిమిర్చి రేటు సెంచరీకి చేరువై ఘాటెక్కిస్తున్నది. చిక్కుడుకాయ చిన్నబుచ్చుకునేలా చేస్తున్నది. తీగ ఎగబాకినట్టు బీరకాయ రేటు అందకుండా పోయింది. మిగతా కూరగాయదీ తామేం తక్కువ అన్నట్టుగా పరిస్థితి తయారైంది. దీంతో కొంతలో కొంత అందుబాటులో ఉన్న ఆకుకూరలు, ఉల్లిగడ్డ, కోడిగుడ్లతో సామాన్యులు పూట గడిపేస్తున్నారు. మహిళామణులైతే రోజూ పొద్దున్నే లేచి ఏం కూర చేయాలో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. టమాట ధర రోజురోజుకీ అమాంతంగా పెరిగిపోతున్నది. హౌల్‌సేల్‌లో 25 కేజీల టమాట బాక్స్ 1200 నుంచి 1300 పలుకుతున్నది. అంటే హౌల్‌సేల్‌లో కిలో టమాట సగటున రూ.50 పలుకుతున్నది. అదే టమాట రెండు, మూడు చేతులు మారి బహిరంగ మార్కెట్లోకి వచ్చేసరికి 65 రూపాయల నుంచి 80 రూపాయలు అమ్ముడవుతున్నది. దీనికంతటికీ అన్‌సీజన్, కరోనా ఎఫెక్ట్ అని తెలుస్తున్నది. గతేడాది ఇదే సీజన్‌లో హైదరాబాద్ మార్కెట్‌కు వచ్చే టమాట దిగుబడి సగానికి పడిపోయిందనీ, ప్రస్తుతం రోజూ 50 నుంచి 60 లారీలే వస్తున్నదని మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని రంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, నిజామాబాద్, మహబూబ్ నగర్ తదితర ప్రాంతాల నుంచే కాకుండా కర్నాటక, ఏపీ రాష్ట్రాల నుంచి కూడా దిగుమతి అవుతున్నది. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కరోనా వ్యాప్తి వేగంగా ఉండటంతో అక్కడ నుంచి టమాట రావడం తగ్గింది. అసలు మార్కెట్‌లో బెంగుళూరు టమాటే కనిపించడం లేదు. మిగతా కూరగాయల రేట్లు కూడా టమాట ధరతో పోటీపడి మరీ పెరుగుతున్నాయి. హౌల్‌సేల్ మార్కెట్‌లో 40 కేజీల మిర్చీ బస్తా ధర 2600 పలుకుతున్నది. అంటే హౌల్‌సేల్‌లోనే కిలో రూ.65 ఉంది. అది బహిరంగ మార్కెట్‌లో కాస్తా ఆయా ప్రాంతాలను బట్టి రూ.80 నుంచి 95 వరకు ఉంటున్నది. చిక్కుడుకాయ, బహిరంగ మార్కెట్‌లో కిలో బీరకాయ రూ.70 నుంచి 80 అమ్ముడుపోతున్నది. ఏ కూరగాయలు చూసినా కిలోకు 30 రూపాయలకు కింద ఒక్కటంటే ఒక్కటీ లేవు. కాస్తలో కాస్తంత ఉల్లిగడ్డ మాత్రం అందరికీ అందుబాటులో ఉన్నది. నాణ్యత, సైజును బట్టి వంద రూపాయలకు పది కేజీల నుంచి ఆరు కేజీలు ఇస్తున్నారు. కూరగాయల రేట్లు పెరగటంతో ఆకుకూరలకూ డిమాండ్ పెరిగింది. నెల కింద పది రూపాయలకు ఐదారు ఆకుకూరల కట్టలు ఇస్తే ప్రస్తుతం మూడుకు మించి ఇవ్వట్లేదు. గతంలో వారాంతాల్లో తప్ప పెద్దగా పూదీనా అమ్ముడుపోయేది కాదు. కరోనా ఎఫెక్టుతో పూదీనా, నిమ్మకాయ రసం తాగడం పెరిగింది. దీంతో పూదీనాకు డిమాండ్ పెరిగి కట్ట పదిరూపాయలకు చేరింది. గతంలో ఐదు రూపాయలకే



ఇచ్చేవారు. కూరగాయల రేట్లు పెరిగిపోవడంతో కోడిగుడ్ల వాడకం పెరిగింది. ఒకరోజు కూరగాయలకు పెట్టే ఖర్చును పెడితే 30 గుడ్ల ట్రే వస్తున్నది. హౌల్‌సేల్ మార్కెట్‌లో 30 గుడ్ల ధర ఏరియాను బట్టి వంద రూపాయల నుంచి రూ. 115 వరకు పలుకుతున్నది. దీంతో ఒక్కో ఇంట్లో నెలకు రెండు నుంచి మూడు ట్రేలు వాడుతున్నారు. ఉల్లిగడ్డ కోడిగుడ్డు, పప్పుచారు, ఉల్లిగడ్డ పప్పు, ఆకుకూరలు ఎక్కువగా వండుకుంటున్న పరిస్థితి కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది.

### లక్షమందితో దళిత, గిరిజన దండోరా: రేవంత్‌రెడ్డి



మంచిర్యాల బ్యూరో, జూలై 25,ప్రజాపాలన :ఆగస్టు 9న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి గడ్డపై లక్ష మందితో దండు కట్టి దళిత, గిరిజన దండోరా నిర్వహిస్తామని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావును సికింద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా రేవంత్‌రెడ్డి కలిశారు. హాఅనంతరం చిరాన్ పోర్ట్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశానికి రేవంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు సురేఖతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ...తనకు, ప్రేమ్‌సాగర్‌రావుకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. హాప్రేమ్ సాగర్‌రావు సోదర సమానులన్న రేవంత్‌రెడ్డి.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి నుంచి కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం కదంతొక్కనున్నట్టు ప్రకటించారు. బంధుత్వానికి, రాగద్వేషాలకు అతీతంగా పనిచేస్తానన్న రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ జెండా దించకుండా మోసిన వారే తన బంధువులని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వలేదని, ఏపీలో పార్టీని చంపుకొని ఇచ్చారన్నారు. కానీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, ధనిక రాష్ట్రంగా కేసీఆర్ చేతిలో పెడితే దివాళా తెలంగాణగా మార్చారని ఆరోపించారు. ఉప ఎన్నికలొచ్చినప్పుడే కేసీఆర్‌కు పథకాలు గుర్తుకొస్తున్నాయని, ఎక్కడ ఉప ఎన్నికలుంటే అక్కడే పథకాలు తెస్తారని విమర్శించారు. రాష్ట్రంలోని 118 నియోజకవర్గాల్లో ఉన్న దళితుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. 1.35 కోట్ల మంది దళిత, గిరిజనులకు కూడా దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితులను మోసం చేసి ఓట్లు డబ్బాలో వేసుకుంటాం అంటే చూస్తూ ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. ఆగస్టు 9 నుంచి సెప్టెంబరు 17వరకు దళిత గిరిజన దండోరా మోగిస్తామని వెల్లడించారు.

# అధిక వర్షం పంటకు చేటు

**పంటల సంరక్షణ కోసం రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి పంటలను సంరక్షించుకోవాలి**

**ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. రాజేశ్వర్ నాయక్**





మంచిర్యాల బ్యూరో, జులై 25, ప్రజాపాలన ప్రతినిధి:నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయితెలంగాణ లోని అన్ని జలాశయాలు నిడిపోవడం తోపాటు గ్రామాల్లో ని చెరువులు కుంటల్లో జలకలసంతరించుకుంది. ఇది రైతులకు ఆనందం కలిగించే పరిణామాలు అయినప్పటికీ విస్తరంణ కురిసిన వర్షాలకు పత్తి, పెసరు , వరిపొలాలు నీటమునిగి తీవ్రంగా నష్టం వాటిల్లింది. పకృతి విపత్తు నుండి బయటపడ్డ పంటను కాపాడుకోవడం రైతులముందున్న సవాలు గా చెప్పుకోవచ్చు. ఈ నేపథ్యంలో పంటలు– స్వచ్ఛ రక్షణ చర్యలు, రైతులు పాటించే మెలకువలపై బెల్లంపెల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. రాజేశ్వర్ నాయక్ ప్రజాపాలన తో ముచ్చటించారు. ఆయన రైతులకు చేసిన సూచనలలో ముఖ్యమైనవి మా పాటకులకోసం.

**చీడపీడలు నుంచి వరి పంట రక్షించుకోవాలి**

మంచిర్యాల , కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలలో వరి నాట్లు కొనసాగుతు న్నాయి. కొందరు రైతులు వరినాట్లను పూర్తి చేసుకోగా మరి కొందరు రైతుల పొలంలో నారు ఎదుగుదల దశలో ఉంది. ఈ నేపథ్యంలో రైతులు పాటించవలసిన పలు సూచనలు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. రాజేశ్వర్ నాయక్ ప్రజాపాలన తో వివరించారు. నారుమడి దశ లో ఉన్నటువంటి వరిలో సాధారణంగా వచ్చే ఊద ,ఒడిపిలి వంటి కలుపును నివారించడానికి 1.5 మిల్లీ లీటర్ల సైహాలోఫాస్ పి.బ్యూటైల్ అనే రసాయనాన్ని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని బెల్లంపెల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రావ్ కోఆర్డినేటర్ డా. రాజేశ్వర్ నాయక్ పేర్కొన్నారు. నాటు వేయడానికి ముందు ప్రతి రెండు గుంటల నారుమడికి 800 గ్రాముల కార్బోఫ్యురాన్ 3జి గులికలు వేసుకున్నట్లయితే నాటు వేసిన తర్వాత కాండం తొలుచు పురుగు బారినుండి పంటను రక్షించుకోవచ్చని ,. అధిక వర్షాల నేపథ్యంలో గాలిలోని తేమ శాతం పెరగడం వల్ల ఆకు మచ్చ తెగులు లేదా అగ్గి తెగులు ఆశించే అవకాశం ఎక్కువవుతుందని తెలిపారు. అందుకోసం నారుమడికి 2.5 గ్రాముల మాంకోజెబ్ లేదా 2.5 గ్రాముల ట్రైసైక్లోజోల్ లేదా 1.5 మి.లి. ఐసొప్రోథియోలాన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయడంవల్ల నాటు వేసుకున్న తర్వాత ప్రధాన పొలంలో ఈ చీడపీడల నుండి తప్పించుకోవచ్చు. నాటు వేసిన తర్వాత ఆకుముడత గనక కనిపించినట్ల యితే 2 గ్రాముల కార్తావ్ హైడ్రోక్లోరైడ్ 50% మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.

**మొక్క ఎదుగుదలకు కలుపు నివారణ తప్పనిసరి**

నాటు వేసిన తర్వాత ప్రధానంగా పొలంలో కలుపు నివారణ కోసం ఎకరానికి నాలుగు కిలోల చెన్ సాల్ఫ్యురాన్ మిథైల్ మరియు పెటాక్లోర్ గుళికలను నాటు వేసిన మూడు నుంచి నాలుగు రోజుల లోపు 20 కిలోల ఇసుకలో కలిపి చల్లుకోవాలని ఆయన పేర్కొన్నారు.

**పత్తి పంటలో నీటి నిల్వలతో పంటనష్టం**

ప్రస్తుతం పత్తి పంట 20 నుండి 30 రోజుల దశలో ఉంది. ప్రస్తుత అధిక వర్షాల నేపథ్యంలో పత్తి పంటలో గనుక నీరు నిల్వ ఉ న్నట్లయితే వెంటనే తీసివేయాలి. వర్షాలు అలాగే తేమ వాతావరణం వల్ల పత్తి లో పచ్చ దోమ ప్రబలే అవకాశం ఉంది. తొలి దశలో నివారణ కోసం కాండానికి 30 మరియు 45 రోజుల వయసులో మోనోక్రోటోఫాస్ మరియు నీటిని 1:4 లో కాండనికి పూత పుయాలి మరియు 60 రోజుల వయసులో ఇమిడాక్లోఫ్రిడ్ మరియు నీటిని 1.20 నిష్పత్తిలో కలిపి పూత పూయాలి.

**కంది పంట లో స్వచ్ఛ రక్షణ**

మంచిర్యాల , ఆసిఫాబాద్ జిల్లాలో కంది పంట 20 నుండి 30 రోజుల వయసులో ఉంది. అధిక వర్షాల వల్ల నిలిచిన నీటిని తీసివేసి వర్షాలు తగ్గిన తర్వాత అంతర కృషి చేసి కలుపు నివారించుకోవాలి. పంట 20 నుండి 30 రోజుల దశలో ఉన్నప్పుడు కలుపు నివారణ కోసం ఎకరానికి 300 మిల్లీలీటర్ల ఇమాజితైపర్ అనే రసాయనాన్ని పిచికారి చేసుకోవాలి.


వ్యవసాయంలో నూతన సాంకేతిక విషయాల మీద సలహాలు సూచనలు పొందడానికి అదేవిధంగా వ్యవసాయంలో వస్తున్న కొత్త పద్ధతులను అవలంబిస్తు రైతుల ఆదాయం రెట్టింపు చేసుకోవడానికి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.

# అయోధ్య చుట్టూ యూపీ రాజకీయాలు

లక్నో, జులై 25, ప్రజాపాలన ప్రతినిధి:ఉత్తర భారత దేశంలోనే కాదు... దేశ వ్యాప్తంగా ఎక్కువ లోక్‌సభ స్థానాలు కలిగి ఉన్న ఏకైక రాష్ట్రం ఉత్తరప్రదేశ్. సార్వత్రిక ఎన్నికల్లో ఈ రాష్ట్రం నుండి మెజార్టీ స్థానాలు గెలుపొందిన పార్టీనే అధికారంలోకి వస్తుందనడంలో అతిశయోక్తి లేదని రాజకీయ విశ్లేషకుల భావన. ఈ రాష్ట్రానికి వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. అత్యధిక అసెంబ్లీ స్థానాలు కలిగిన రాష్ట్రం కూడా ఇదే కావడం విశేషం. అందుకే... అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాదే అయినా... ఇప్పటి నుండే సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అందరీ చూపు యుపిపై ఉంటే... రాష్ట్రంలోని రాజకీయ పార్టీల చూపు అయోధ్య నగరంపై ఉంది. ఏ పార్టీకాపార్టీ నగరంలో తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీని నిమిత్తం కేంద్రం, యుపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు అంతం లేదని తెలుస్తోంది.బహుజన్ సమాజ్ పార్టీ 2007లో వినియోగించిన సోషల్ ఇంజనీరింగ్ విధానాన్ని మరోసారి అవలంభించేందుకు సిద్ధమైంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బ్రాహ్మణుల ఓట్లను కూడగట్టేందుకు ప్రయత్నాలు సాగిస్తోంది. ఈ నేపథ్యంలో జులై 23 తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఈ సామాజిక వర్గానికి చెందిన ప్రజలతో అదే వర్గానికి చెందిన బిఎస్‌పి నేత సతీష్ చంద్ర మిశ్రా పలు సమావేశాలు నిర్వహించనున్నారు. తొలి సమావేశం అయోధ్యలో జరగనుంది. ఇంకో అంశమేమిటంటే... ఎప్పుడూ అయోధ్య సమస్యపై స్పందించడంలో ఈ పార్టీ చాలా దూరంగానే ఉందని చెప్పవచ్చు. యుపి ఎన్నికల్లో హిందూత్వ ఓటర్లను మూటగట్టేది నిస్సందేహంగా అయోధ్యలోని రామాలయం అంశమేనని లక్నో యూనివర్శిటీ పొలిటికల్‌సైన్స్ విభాగం మాజీ హెడ్ ఎస్‌కె ద్వివేది వ్యాఖ్యానించారు. ఇక్కడ రాముని పేరుతో హిందూ ఓటర్లను ప్రభావితం చేయవచ్చునని అభిప్రాయపడ్డారు. సమస్య పాతదే కానీ, అయోధ్యలో ఇప్పుడు చేపడుతన్న ఆలయ నిర్మాణం సరికొత్త అంశంగా మారిందని అన్నారు.యుపిలో రామాలయ నిర్మాణం... హిందూ ఓటర్లపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని రాజకీయ స్పృహ ఉన్నవాడు ఇట్టే చెప్పేస్తాడు. ఇక్కడ మెజార్టీ కమ్యూనిటీలో ఎక్కువ ఓట్లు పొందిన పార్టీనే.... అధికారంలోకి వస్తానడంలో అతిశయోక్తి లేదు. ఇది తెలుసు కాబట్టే.. బిఎస్‌పి అయోధ్యలోని హిందూ ఓటర్లను ఒడిసి పట్టేందుకు అక్కడకు వెళుతోంది' అని ద్వివేది అన్నారు. బిజెపికి దేవాలయం క్రెడిట్ ఇవ్వకూడదని బిఎస్‌పి, ఎస్‌పిలు భావిస్తున్నాయని చెప్పారు. మరో వైపు ఎస్‌పి, ఆమ్ ఆద్మీ పార్టీలు సైతం అయోధ్యకు సంబంధించిన అంశాలపై చురుగ్గా ఉన్నాయి. ఈ రెండు పార్టీలకు చెందిన నేతలు సైతం ఇటీవల జరిగిన అయోధ్య భూముల విషయంపై దృష్టి పెట్టారు. ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అవకతవకలకు పాల్పడ్డాయంటూ తూర్పార బట్టారు.అయోధ్యలోని రామాలయ సమస్యను 1980 నుండి నిశితంగా పరిశీలిస్తున్నారు ప్రముఖ జర్నలిస్ట్ బ్రిజేష్ శుక్లా గత జ్ఞాపకలను గుర్తు చేసుకున్నారు. కాలం ఎంతో మార్పు చెందిందని వ్యాఖ్యానించారు. . ‘1980లో, పార్లమెంట్ ఎన్నికల నిమిత్తం తన ఎన్నికల ప్రచార ర్యాలీని అప్పటి కాంగ్రెస్ నేత రాజీవ్ గాంధీ ఇక్కడి నుండే ప్రారంభించారు. కానీ కాంగ్రెస్ ఎందుకో ఈ సమస్యపై వెనక్కు తగ్గింది. గతంలో ఇదొక పురాణం. కానీ ఇప్పుడు రియాల్టీగా మారింది' అని అన్నారు. బిజెపి మినహా అన్ని పార్టీలు ముస్లిం మైనార్టీ వర్గాలను వ్యతిరేకించడం ఇష్టం లేనందున... ఈ సమస్యపై దృష్టి సారించలేదని అభిప్రాయపడ్డారు. గతంలో పార్టీలన్నీ ఎన్నికల్లో గెలవాలంటే... ముస్లిం ఓట్లు కూడా అవసరమని భావించేవని, కానీ అవన్నీ అవాస్తవాలని బిజెపి నిరూపించిందని, అందుకే ప్రతి పార్టీ కూడా హిందూ ఓటర్లపైనే దృష్టి సారించాయని శుక్లా అన్నారు. గతంలో అయోధ్య రామాలయంపై అనిశ్చితి ఉండేదని, కానీ ఇప్పటి పరిస్థితిని చూస్తే.... రాజకీయ పార్టీలు హిందూ ఓటర్లను ఎందుకు దూరం చేసుకుంటాయని ప్రశ్నించారు. ‘ఎస్‌పి, బిఎస్‌పి, ఆప్ ఏ రాజకీయ పార్టీ అయినా కానీ... అయోధ్య కోసం ఎంతో కొంత చేయాలని చూడటం వాస్తవం కాదా? తాము కూడా అయోధ్య ఆలయానికి మద్దతు తెలుపుతున్నామని ప్రజలకు చెప్పేందుకు సిద్ధమౌతున్నాయి. కేవలం హిందూ ఓట్లు బిజెపి సొత్తు కావడానికి ఏ మాత్రం ఇతర పార్టీలు ఇష్టపడటం లేద'ని చెప్పారు.ఇటు బిజెపి నేతృత్వంలోని యోగి సర్కార్ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే అయోధ్య ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో 15 పథకాలను ప్రారంభించింది. అయోధ్య నిర్మాణానికి సమయం పట్టనున్న నేపథ్యంలో... ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు పథకాలను తీసుకువస్తోంది. ఇవన్నీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు పూర్తి కావాలని యోగి సర్కార్ యోచిస్తోంది. అయోధ్యలో ఆగస్టు చివర్లో రామ్‌లీలా ప్రోగ్రామ్‌ను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక చేసింది. ఇందులో వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు ప్రదర్శనలిస్తారు. దీనిలో కేంద్రం కూడా తన వంతు ప్రోత్సాహం, కృషిని అందిస్తోంది. అయోధ్యకు వెళ్లే పురాతన తీర్థయాత్ర మార్గాన్ని రూ.3 వేల కోట్ల వ్యయంతో జాతీయ రహదారిగా చేస్తామని, కేంద్ర రోడ్లు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం ట్వీట్ చేశారు. అయోధ్యలోని రామాలయం ఉద్వేగపూరిత అంశమని, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనుకొంటారని కాన్పూర్‌కు చెందిన రాజకీయ విశ్లేషకుడు మనోజ్ త్రిపాఠి చెప్పారు. అయోధ్యలో రామాలయం నిర్మాణం జరుగుతున్నప్పటికీ... వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఆశిస్తున్న డివిడెంట్లు రాకపోవచ్చునని త్రిపాఠి అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకు ఉదాహరణ ఇటీవల కాలంలో జరిగిన పంచాయతీ ఎన్నికలోల హిందూ మత ప్రాంతాలైన అయోధ్యతో పాటు వారణాసి, మధురల్లో బిజెపి ఘోర పరాజయాన్ని చవిచూసిందని చెప్పారు.

# 2023 కు రెడీ అవుతున్న పార్టీలు

హైదరాబాద్, జులై 25, ప్రజాపాలన ప్రతినిధి:ఒకవైపు దళిత బంధు. మరోవైపు రాజకీయ దండోరా. తెలంగాణ పాలిటిక్స్ దళితుల చుట్టూ తిరుగుతున్నాయి. 2014 తర్వాత, 2018 ఎన్నికలకు ముందు రాజకీయ పునరేకీకరణ జరిగింది. ఇప్పుడు పరిణామాలు మళ్లీ ఆ దిశగానే కనిపిస్తున్నాయి. హుజూరాబాద్ ఉప ఎన్నికే లక్ష్యంగా ఇవి జరుగుతున్నాయా? లేదంటే 2023 అసెంబ్లీ యుద్ధానికి అజెండాను సిద్ధం చేస్తున్నాయా? సరిగ్గా వారం కిందట ఒ.రమణ కారెక్కారు. రెండు రోజుల కిందట కౌశిక్‌రెడ్డి గులాబీ కండువా కప్పుకున్నారు. ఇప్పుడు మోత్కుపల్లి దండోరా వేశారు. వరుసగా జరుగుతున్న ఈ పరిణామాలు కొత్త చర్చకు దారితీస్తున్నాయి. త్వరలోనే హుజూరాబాద్ ఉప ఎన్నిక జరగబోతున్న వేళ కీలక నేతలంతా కారెక్కుతున్నారు. ఒకవైపు ఈటల చేరికతో బీజేపీలో ఉత్సాహం, మరోవైపు రేవంత్‌కు పీసీసీతో కాంగ్రెస్‌లో జోష్ ఉన్నా నేతలు మాత్రం గులాబీ దళంలోకే క్యూ కట్టడం పొలిటికల్ ఇంట్రస్ట్‌ను పెంచుతోంది.ఒక దెబ్బకు మూడు పిట్టలన్నట్లు వ్యూహాలకు పదును పెట్టింది గులాబీ దళం. టీఆర్ఎస్‌కు అడ్డాగా ఉన్నా హుజూరాబాద్‌ను గెలుచుకోవడం, బీజేపీని, ఈటలను కలిపి దెబ్బకొట్టడం, కాంగ్రెస్‌కు షాక్ ఇవ్వడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. సరిగ్గా ఈ నేపథ్యంలోనే ఎల్.రమణ, కౌశిక్‌రెడ్డి టీఆర్ఎస్‌లో చేరి మరింత బలాన్ని పెంచారు.వీరికి మోత్కుపల్లి కూడా తోడయ్యారు. హుజూరాబాద్‌లో టీఆర్ఎస్‌ను గెలిపించాలని, మిగిలిన పార్టీల్లోని దళిత నేతలు బయటకు రావాలని దండోరా వేసి మరీ పిలుపునిచ్చారు నర్సింహులు. మరోవైపు హుజూరాబాద్‌లోనే దళిత బంధును మొదలు పెట్టనుండటంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు సీఎం కేసీఆర్. ఇలా దళితుల చుట్టూ జరుగుతున్న తెలంగాణ రాజకీయం ఏ తీరానికి చేరుతుందో?



# ప్రజాపాలన

## సంపాదకీయం

**సోమవారం 26, జులై 2021**

# హిందీ వెయిటేజ్‌తో నష్టం

ప్రిన్సిపాల్, పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టుల్లో తరచుగా ఏర్పడే ఖాళీల భర్తీ కోసం రాత పరీక్ష నిర్వహిస్తారు. సబ్జెక్ట్ నాలెడ్జితో పాటు రీజనింగ్ ఎబిలిటీ, జనరల్ అవేర్నెన్, లాంగ్వేజెన్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ విషయాల్లో పరీక్ష వుంటుంది. వీటిలో ఇంగ్లీష్ మరియు హిందీ భాషలకు 20 మార్కులు చొప్పున వుంటాయి. ఇంగ్లీష్ భాషలో ఏ ప్రాంతం వారికైనా మార్కులు దాదాపు సమానంగానే వస్తున్నాయి. కానీ హిందీ భాషలో హిందీ ప్రాంతం అభ్యర్థులకు 80 శాతం పైగా మార్కులు వస్తుండగా హిందీ యేతర ప్రాంతాల వారికి అందులో సగం కూడా రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఉద్యోగ నియామక పరీక్షల్లో హిందీ భాషకు ఇస్తున్న వెయిటేజ్ వలన హిందీ యేతర రాష్ట్రాల ఉద్యోగార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉదాహరణకు తెలంగాణ రాష్ట్రంలో గల 9 నవోదయ విద్యాలయాల్లో ఉపాధ్యాయ సిబ్బంది 220 మంది ఉండగా వారిలో సుమారు 50 (22.7 శాతం) మంది మాత్రమే తెలంగాణ వారున్నారు. మిగిలిన వారిలో కొద్దిమంది ఆంధ్రప్రదేశ్ వారున్నా... మెజారిటీ హిందీ ప్రాంతం వారే వున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని నవోదయ విద్యాలయాల్లో కూడా అదే పరిస్థితి. రెండు తెలుగు రాష్ట్రాల్లో గల 72 శాతం కేంద్రీయ విద్యాలయాల్లో పని చేస్తున్న దాదాపు 2500 మంది ఉపాధ్యాయుల్లో తెలుగువారు 20 శాతం మంది మాత్రమే వున్నారు. కాగా 2015 నుండి జరుగుతున్న నియామకాల్లో నూటికి 10 మంది కూడా తెలుగు వారు లేరు. ఉదాహరణకు 2018 లో నియమితులైన ఉపాధ్యాయుల్లో కొన్ని కేంద్రీయ విద్యాలయాల్లో అందరూ హిందీ ప్రాంతం వారే వున్నారు. ఒక్కరు కూడా స్థానికులు లేరు. కేంద్రీయ, నవోదయ విద్యాలయాల ఉపాధ్యాయులుగా ఎంపికవుతున్న అతి కొద్దిమంది తెలుగువారిలో రక్షణ సర్వీసుల్లో పని చేస్తున్న వారి పిల్లలు మరియు కేంద్రీయ విద్యాలయాల్లో చదివినవారే. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ తెలుగు మీడియం పాఠశాలల్లో చదివినవారికి అవకాశం దక్కడం లేదు. 'గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు జాతీయ సమగ్రతను అలవరచాలి' అనే సంకల్పంతో ఏర్పాటు చేయబడిన నవోదయ విద్యాలయాల సిబ్బంది నియామకాల్లోనే పూర్తి అసమగ్ర విధానం అమలు జరుగుతోంది. నియామక ఎంపిక పరీక్షల్లో హిందీ భాష ఆధిపత్యమే ఈ పరిస్థితికి ఒక ముఖ్యమైన కారణమని తెలుస్తోంది. కేంద్రీయ, నవోదయ విద్యాలయాల ఉపాధ్యాయ నియామకాల్లో 75 శాతం పోస్టులు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయబడతాయి. ప్రిన్సిపాల్, పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టుల్లో తరచుగా ఏర్పడే ఖాళీల భర్తీ కోసం రాత పరీక్ష నిర్వహిస్తారు. సబ్జెక్ట్ నాలెడ్జితో పాటు రీజనింగ్ ఎబిలిటీ, జనరల్ అవేర్నెన్, లాంగ్వేజెన్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ విషయాల్లో పరీక్ష వుంటుంది. వీటిలో ఇంగ్లీష్ మరియు హిందీ భాషలకు 20 మార్కులు చొప్పున వుంటాయి. ఇంగ్లీష్ భాషలో ఏ ప్రాంతం వారికైనా మార్కులు దాదాపు సమానంగానే వస్తున్నాయి. కానీ హిందీ భాషలో హిందీ ప్రాంతం అభ్యర్థులకు 80 శాతం పైగా మార్కులు వస్తుండగా హిందీ యేతర ప్రాంతాల వారికి అందులో సగం కూడా రావడం లేదు. హిందీ మాతభాషతో పాటు హిందీ మీడియంలోనే చదువుకున్న వారికి అడ్వాంటేజ్‌గా వుంది. హిందీ యేతర రాష్ట్రాల్లోని కేంద్రీయ, నవోదయ విద్యాలయాల్లో బోధనా మాధ్యమం ఇంగ్లీష్ మాత్రమే. అందువలన నియామక పరీక్షా విషయాల్లో ఇంగ్లీష్ అనివార్యం కావచ్చు. కానీ హిందీ ఎందుకు? ఇంగ్లీషుతో పాటు మరో భాషలో పరిజ్ఞానాన్ని కూడా పరీక్షించదలిస్తే రాజ్యాంగం ఎనిమిదో షెడ్యూల్‌లో పేర్కొన్న 22 భాషల్లో దేనిలోనైనా రాసే అవకాశం ఇవ్వాలి. ఎవరి మాతృభాషలో వారు లేదా ఎవరికి నచ్చిన భాషలో వారు ఆప్షన్ తీసుకుంటారు. సివిల్ సర్వీసులకు చెందిన యూపీఎస్సీ పరీక్షలను కూడా ప్రాంతీయ భాషల్లో రాసే అవకాశం ఉండగా కేంద్రీయ, నవోదయ విద్యాలయాల ఉపాధ్యాయ నియామకాలకు లేకపోవడం చాలా అన్యాయం. నియామకాలు జోనల్ పరిధిలో కాకుండా దేశం మొత్తం ఒకే యూనిట్ గా కేంద్రీకృతంగా నిర్వహించడం కూడా ఈ అసమానతకు మరో ముఖ్యమైన కారణం. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో హిందీ యేతర రాష్ట్రాలకు జరుగుతున్న నష్టం గురించి రెండు విద్యా సంస్థలకు సంబంధించిన వివరాలు మాత్రమే పైన ప్రస్తావించుకున్నాం. ఈ నష్టం అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలు/సంస్థలు, అటానమస్ సంస్థల్లోనూ జరుగుతోంది. అవి: ఇండియన్ రైల్వేలు, పోస్టల్, సి.పి.డబ్ల్యు.డి, సెంట్రల్ సెక్రటేరియట్, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు, పబ్లిక్ సెక్టార్ కంపెనీలు, డిఫెన్స్, రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్లు, సెంట్రల్ యూనివర్సిటీలు, ఐఐటీలు, ఎన్ఐటీలు, ఎయిమ్స్, సి.సి.ఎం.బి, ఎన్ఐఎన్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వగైరా వందలకొలదీ వున్నాయి. పైన పేర్కొన్న కేంద్రీయ, నవోదయ విద్యాలయాల కంటే ఇతర కేంద్ర ప్రభుత్వ శాఖలు/సంస్థల్లోనే చాలా ఎక్కువ ఉద్యోగాలు వుంటాయి. వాటిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న దాదాపు 40 లక్షల పోస్టులకు నియామకాలు నిర్వహిస్తే అందులో సుమారు 2 లక్షలు తెలుగు రాష్ట్రాల వాటా ఉంటుంది. అమల్లో వున్న ఎంపిక పరీక్షా విధానంలో హిందీకి గల ప్రాధాన్యత తెలుగు భాషకు లేకపోవడం వలన అవి తెలుగువారికి దక్కే అవకాశం లేదు. రాజకీయ పార్టీలు, పార్లమెంట్ సభ్యులు ఇంత ముఖ్యమైన సమస్యను పట్టించుకోకపోవడం చాలా అన్యాయం. ఇది తెలుగు రాష్ట్రాలతో పాటు హిందీ యేతర రాష్ట్రాలు అన్నిటికీ సంబంధించిన సమస్య. ప్రభుత్వ రంగంలో వున్న కొద్దిపాటి ఉద్యోగాల్లో సైతం జరుగుతున్న ప్రాంతీయ అన్యాయాన్ని ఎదిరించాలి.

# మూడు పార్టీల క్రీడలకు అమరావతి ఆహుతి

ఈ పరిస్థితిలో గతం తిరగదోడటానికి రైతులు ముందుకు రావడమనే ప్రసక్తి లేకుండా పోయింది. ఏది ఏమైనా ఈ కొనుగోళ్లను కారణంగా చూపి రాజధానిని మార్చడం తర్కబద్ధం కాదు. ఇప్పుడు హైకోర్టు ముందు వున్న మూడు రాజధానుల చట్టం విచారణ ఆగష్టులో మొదటి నుంచి మళ్లీ ప్రారంభం కావలసి వుంది. హైకోర్టు విచారణ తర్వాత ఎలాంటి తీర్పు వచ్చినా అవతలి పక్షం సుప్రీంను ఆశ్రయించే అవకాశం వుంటుంది గనక ... ఈ ఏడాది ఆ విచారణలతో గడచిపోవచ్చు. ఈలోగా ఆందోళన చేస్తున్న రైతులతో స్థానికులతో చర్చలు జరిపే ఎలాంటి ప్రక్రియనూ ప్రభుత్వం ప్రారంభించకపోవడం పొరబాటు.

ఎ.పి రాజధాని అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ కేసును సుప్రీం కోర్టు కొట్టివేయడంతో భూములు కొన్న పెద్దలు ఊపిరి పీల్చుకుంటున్నారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పు గనక దీనిపై తదుపరి న్యాయ పోరాటానికి ఆస్కారం వుండదు. టిడిపి పెద్దలు, మంత్రులు, వారికి కావలసినవారు ముందస్తు సమాచారంతో రాజధాని భూములను కొనేసి రైతులకు నష్టం కలిగించారని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్ష నేతగా వున్నప్పటి నుంచి ఆరోపణ చేస్తూనే వున్నారు. ఈ క్రమంలోనే ఇన్‌సైడర్ ట్రేడింగ్ పదాన్ని తీసుకొచ్చారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసనసభ లోనే భూములు కొంటే తప్పేముందని సమర్థించారు. స్టాక్‌మార్కెట్‌కు సంబంధించిన ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఇక్కడ ఎలా వర్తిస్తుందని కూడా అప్పుడే ఆయన వాదించారు. సుప్రీం తీర్పు ఇంచుమించు అలాగే వుంది. అమరావతిలో భూములను బడా బాబులు, రియల్టర్లు ముందస్తుగా కొనుగోలు చేశారనే దాంట్లో సందేహమేమీ లేదు. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని వస్తుందనేది చెప్పుకుంటూనే వున్నా ఖచ్చితంగా ఎక్కడ వస్తుంది, ఎక్కడ కీలకమైన నిర్మాణాలు వస్తాయనేది ప్రభుత్వంలో ఉన్నత వర్గాలకు మాత్రమే తెలుసు. మంత్రులు, శాసనసభ్యులు చాలామంది రిజిస్ట్రేషన్లకు ముందే కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నారు. 2020 తర్వాత జగన్ ప్రభుత్వం దీనిపై తీవ్రంగా కేంద్రీకరించింది. అప్పటి కొనుగోళ్లను విచారించేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. 'సిట్' ఏర్పాటు చేసింది. రాజకీయ విమర్శలు ఏమైనా ఈ వ్యవస్థలో చట్టపరంగా ఆ కొనుగోళ్లు నేరం కాదనే భావన నిపుణులు వ్యక్తం చేస్తూ వచ్చారు. అందుకు తగినట్టే హైకోర్టు ఇన్‌సైడర్ ఆరోపణలను కొట్టివేసింది. మరోవైపున ప్రభుత్వం మాజీ ఎ.జి దమ్మాలపాటి శ్రీనివాస్ భూమి కొనుగోళ్లు, వాటిని న్యాయమూర్తి ఎన్.వి.రమణ కుటుంబ సభ్యులు తర్వాత కొనడంపైనా ఎఫ్ఐఆర్ దాఖలు చేసింది. రాష్ట్ర హైకోర్టు ఆ విచారణ నిలుపు చేస్తూ ఎఫ్ఐఆర్ వివరాలు ప్రచురించరాదని ఆంక్షలు పెట్టింది. ముఖ్యమంత్రి జగన్ హైకోర్టు పైన ఫిర్యాదులతో పాటు జస్టిస్ రమణపై ఆరోపణలతో అప్పటి సిజెఐ ఎస్.ఎ.బాబ్డే కు లేఖ రాయడం పెద్ద చర్చకు దారితీసింది.


**సుప్రీం కోర్టు ఏం చెప్పింది ?**

ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై విచారణను కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును, మాజీ ఎ.జి కేసులో ఆంక్షలనూ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. సుప్రీంకోర్టు వార్తల ప్రచురణపై నిషేధాన్ని ఎత్తివేస్తూ కేసు విచారణ కొనసాగించింది. ఇప్పుడు జస్టిస్ వినీత్ శరణ్, జస్టిస్ దినేష్ మహేశ్వరి ధర్మాసనం ఇన్‌సైడర్ ట్రేడింగ్ భావనను తోసిపుచ్చింది. దీనిపై ప్రభుత్వం తరపున దుష్యంత్ దవే, మెహఫూజ్ నజ్కి వాదించారు. ప్రతివాదుల తరపున శ్యాం దివాన్, పరాస్ కుహాడ్, సిద్ధార్థ లూథ్రా వాదించారు. ఏదైనా భూమిని కొనుగోలు చేసేప్పుడు అమ్మేవారికి పూర్తి సమాచారం ఇవ్వాలని గతంలో చాలా తీర్పులున్నాయని దవే వాదించారు. రాజధాని వస్తుందని దానివల్ల చాలా లాభం కలుగుతుందని చెప్పకుండా ప్రభుత్వ పెద్దలు భూమిని తక్కువకు కొని లాభాలు పొందారని ఆరోపించారు. అయితే 14 గ్రామాలలో 50 వేల ఎకరాలకు రాజధాని వర్తిస్తుందనే సమాచారం పత్రికలలో విస్తారంగా ప్రచురితమైందనీ, ఆస్తి బదలాయింపు చట్టం ప్రకారం ఆ విషయం ముందే చెప్పాల్సిన పనేమి లేదని శ్యాం దివాన్ వాదించారు. ముందస్తుగా అమ్మకందార్లకు కొనుగోలుదార్లు చెప్పాల్సిన అవసరం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. 2014లో ఈ లావాదేవీలు జరిగితే అమ్మకందారుల నుంచి నష్టపోయినట్టు ఎలాంటి ఫిర్యాదు లేకుండా ఆరేళ్ల తర్వాత 2020లో కేసులు వేయాల్సిన అవసరమేమిటని ప్రశ్నించింది. హైకోర్టు అన్నీ సాకల్యంగా పరిశీలించాకే తీర్పునిచ్చిందని, తాము జోక్యం చేసుకోవలసిన అవసరం లేదని స్పష్టం చేసింది. స్టాక్‌మార్కెట్‌లో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు వర్తించే ఐపిసి 420 గాని, 218, ఆస్తి బదలాయింపు 55 సెక్షన్లు గాని వర్తించవని ప్రకటించింది. వాస్తవానికి జస్టిస్ రమణను ప్రధాన న్యాయమూర్తిగా సిఫార్సు చేసే ముందు ఆయనపై ఆరోపణలను అంతర్గత విచారణలో కొట్టివేసినప్పుడే సుప్రీంకోర్టు వైఖరి విదితమైందని చెప్పొచ్చు.

ఇంకా విచారణ జరుగుతున్న మాజీ ఎ.జి కేసులో రాష్ట్ర ప్రభుత్వం తన పిటిషన్ ఉపసంహరించుకుని హైకోర్టులోనే విచారణ పూర్తిచేయాలని కోరింది. అక్కడ నెల రోజులలోగా విచారణ పూర్తిచేయాలని సుప్రీం కోర్టు సూచించింది. ఇప్పటికీ అసైన్డ్ భూముల కొనుగోలుపై సిఐడి విడిగా దర్యాప్తు జరుపుతున్నది. పైకేసుల్లో ఎవరూ ఫిర్యాదు చేయలేదని వచ్చిన వ్యాఖ్యల దృష్ట్యా ఆ కేసులో ఎంఎల్ఎ ఆళ్ల రామకృష్ణా రెడ్డి ద్వారా ఫిర్యాదులు తీసుకున్నారు. వాటి భవితవ్యం కూడా అంతిమంగా న్యాయస్థానాలలోనే తేలాల్సి వుంటుంది.

**జగన్ వైఖరితో రాజధాని సంక్షోభం**

సుప్రీంకోర్టు తీర్పు ముఖ్య ఘట్టమైనా ఇంతటితోనే రాజధాని రాజకీయ వివాదాలు సమసిపోతాయని చెప్పడానికి లేదు. ఈ తీర్పు ఊహించిందే అన్నట్టుగా వైసిపి వర్గాలు వ్యాఖ్యానిస్తుంటే టిడిపి వర్గాలు ఎదురుదాడి పెంచాయి. భూముల కొనుగోళ్లలో అక్రమాలే జరగలేదన్న టిడిపి వాదన వాస్తవాలతో పొసిగేది కాదు. ప్రజాశక్తి ఆ రోజుల్లో భూలావాదేవీలను ఆధారాలతో అనేక పరిశోధనాత్మక కథనాలు ప్రచురించింది. వాస్తవానికి రిజిస్ట్రేషన్ల తాకిడి ఎక్కువై నిలుపు చేయాల్సి వచ్చింది. సమస్యే లేకపోతే అప్పుడు చంద్రబాబు సమర్థించడం గాని, ఇప్పుడు కోర్టులు తీర్పులు ఇవ్వడంగాని అవసరమే వుండేది కాదు. బడా కొనుగోలుదార్లు ఈ తీర్పును చట్టపరమైన ఉపశమనంగా భావించడం వేరు, ఇదేదో నిజాయితీకి నిరూపణగా చూపుకోవడం వేరు. కొనుగోళ్లలో అక్రమాలకు ఆధారంగా రికార్డులు చూపించాలని టిడిపి నేతలు అంటుంటే రెవెన్యూ రికార్డులు ముందే మటుమాయం చేశారని సర్కారు కథనం. సిఆర్‌డిఎ మాజీ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ దీనిపై సిఐడి కి ఫిర్యాదు చేసినట్టు, తనకు భద్రత కల్పించాల్సిందిగా కోరినట్టు వార్తలు వెలువడ్డాయి. ఈ విషయంలో స్థానిక రైతుల నుంచి ఫిర్యాదులు లేవన్న సుప్రీం కోర్టు వ్యాఖ్య వాస్తవమే. అందుకు జగన్ ప్రభుత్వ వైఖరి ఒక ప్రధాన కారణం. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ప్రచారంతో కల్పించిన భ్రమల కారణంగా మొదట్లో భూములు కొన్నవారికి లాభం కలిగినా తర్వాత అమరావతి నిర్మాణం నత్తనడకతో రేట్లు పడిపోయాయి. కొత్త ముఖ్యమంత్రి నుంచి మూడు రాజధానుల ప్రకటన రావడంతో ఆర్థిక కార్యకలాపాలే స్తంభించిపోయాయి. అసలే రాజధానిని ఎత్తివేస్తామనడం తీవ్ర సంక్షోభానికి దారితీసింది. ఈ పరిస్థితిలో గతం తిరగదోడటానికి రైతులు ముందుకు రావడమనే ప్రసక్తి లేకుండా పోయింది.



ఏది ఏమైనా ఈ కొనుగోళ్లను కారణంగా చూపి రాజధానిని మార్చడం తర్కబద్ధం కాదు. ఇప్పుడు హైకోర్టు ముందు వున్న మూడు రాజధానుల చట్టం విచారణ ఆగష్టులో మొదటి నుంచి మళ్లీ ప్రారంభం కావలసి వుంది. హైకోర్టు విచారణ తర్వాత ఎలాంటి తీర్పు వచ్చినా అవతలి పక్షం సుప్రీంను ఆశ్రయించే అవకాశం వుంటుంది గనక ఈ ఏడాది ఆ విచారణలతో గడచిపోవచ్చు. ఈలోగా ఆందోళన చేస్తున్న రైతులతో స్థానికులతో చర్చలు జరిపే ఎలాంటి ప్రక్రియనూ ప్రభుత్వం ప్రారంభించకపోవడం పొరబాటు. కౌలు, పెన్షన్ల చెల్లింపులు కూడా సకాలంలో జరగలేదు. తను అనుకున్నది చేసుకుపోవడం తప్ప ఈ సమస్యలపై స్పందించాలన్న ఆలోచన జగన్ సర్కారులో కనిపించడం లేదు. పాలనా రాజధాని ఏర్పాటు చేస్తామన్న విశాఖలో ఇప్పటికే భూముల గోల్‌మాల్‌కు సంబంధించిన ఫిర్యాదులు అనేకం వస్తున్నాయి. వీటిపై పారదర్శకంగానూ త్వరగానూ చర్యలు తీసుకొని విశాఖ భూములకు, నివసించేవారికి రక్షణ కల్పించవలసి వుంది. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు విషయమై ఎలాంటి పురోగతి లేదుగాని మానవ హక్కుల సంఘాన్ని, మరో ట్రిబ్యునల్‌ను అక్కడ ఏర్పాటు చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

**మోడీ సర్కార్ దాగుడుమూతలు**

రాజధాని సమస్యపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దాగుడుమూతలు మరింత విడ్డూరంగా వున్నాయి. ఎ.పి కి రాజధాని ఏదో తెలియదని సహ చట్టం కింద కేంద్ర హోం శాఖ సమాధానమిచ్చింది. తర్వాత రాజధాని నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ అభీష్టమని, శాసనసభ మూడు రాజధానుల చట్టం చేసిందని సవరించి జవాబిచ్చింది. ఎ.పి రాజధానికి ఉద్దేశించిన వర్తమానాలు హైదరాబాద్ చిరునామాకు పంపించడం మొదలుపెట్టింది. వీటిపై విమర్శలు వచ్చాక మూడు రాజధానుల చట్టం కోర్టులో వుందని మరోసారి స్పష్టం చేసింది. ఇది పెద్ద విజయంగా టిడిపి వర్గాలు చెబుతుంటే విశాఖ తరలింపునకు కేంద్రం ఆశీస్సులు వున్నాయని వైసిపి ప్రభుత్వం అంటోంది. ఒకప్పుడు అదేపనిగా వినిపించిన సింగపూర్ కన్సార్టియం ఉపసంహరించుకోవడానికి కూడా కేంద్రం హామీని వెనక్కు తీసుకోవడమే కారణమని ఆ దేశ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఈ విధంగా బిజెపి ద్వంద్వ రాజకీయం నడిపిస్తుంటే ఆ పార్టీకి చెందిన కొందరు అమరావతి రక్షకులలా రాజకీయం సాగిస్తున్నారు. టిడిపి వారిలో కొందరికి జెపిసి పదవులు కూడా అప్పగించింది. అమరావతి సమస్యలపై మొదటి నుంచి ముందుండి పోరాడుతున్న సిపిఎం రాజధాని పోరాటానికి పూర్తి మద్దతునిస్తూనే బిజెపిని అందులో ఎలా భాగస్వామిని చేస్తారని ప్రశ్నించడానికి ఇదే కారణం. ఎ.పి బిజెపి కమిటీ రకరకాలుగా మాట్లాడుతూ కాలం గడుపుతుంటే గతంలో గట్టిగా మాట్లాడిన జనసేనాని మౌనం దాల్చిన పరిస్థితి. ఈవిధంగా రాజధాని సమస్యపై పాలక పార్టీలు ఎవరి వ్యూహాలను బట్టి వారు రాజకీయాలు చేస్తుంటే అమరావతి ప్రాంత ప్రజల్లో అయోమయం, ఆవేదన నెలకొన్నాయి. ఇదంతా రియల్టర్ల, పెయిడ్ ఆర్టిస్టుల ఉద్యమంగా వైసిపి చెప్పడం పొరబాటు. జగన్ ప్రభుత్వ పదవీ కాలం సగం పూర్తికావస్తున్నా రాజకీయ ప్రతిష్టంభన లోనే రాష్ట్ర రాజధాని కూరుకుపోవడం, కేంద్రం అందుకు ఆజ్యం పోయడం దారుణం. అక్కడ రూ. లక్షల కోట్ల విలువైన ఆస్తి సృష్టించబడిందనేది అవాస్తవం. ఒక రాజధాని కట్టుకోవడానికి కావలసినదాన్ని మించి భూమి సమీకరించబడి వుంది. ఇప్పటికైనా వాస్తవిక దృష్టితో రాజధాని ప్రణాళికలు పూర్తి చేసి ఈ సమస్యకు తెర దించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. విభజన చట్టం చెబుతున్నట్టుగా అందుకు ఆర్థిక సహాయం చేయవలసింది కేంద్రమే. అదే సమయంలో వికేంద్రీకరణ విధానంతో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి సాధించడానికి కూడా సత్వర చర్యలు తీసుకోవలసిందే. అప్పుల తాకిడి, నదీ జలాల వివాదాలు, పోలవరం పునరావాసం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చర్యలతో సహా సమస్యల ఊబిలో చిక్కుకుపోయిన రాష్ట్రాన్ని కాపాడుకోవడం వదిలేసి రాజధాని రాజకీయాన్ని సాగదీయడం విజ్ఞత కాదు.



## అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు నిరుపేదలకు వైద్యం నిమిత్తం ఆర్ధిక సహాయం చేసిన చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్

జిన్నారం మండలం దాదిగుడా గ్రామానికి చెందిన , మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న వడ్డె పల్లి యాదగిరి కి 5000 ఐదు వేల రూపాయలు,అలాగే లక్మీపతి గూడెం గ్రామానికి చెందిన నల్లగండ్ల శంకర్ గొంతు వాపు తో బాధపడుతున్నారు 10,000 పదివేల రూపాయల ఆర్ధిక సహాయం అందజేసిన నీలం మధు ముదిరాజ్ చిట్కుల్ సర్పంచ్. ఈ కార్యక్రమంలో జిన్నారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నరాబోయిన శ్రీనివాస్, లక్మీపతి గూడెం సర్పంచ్ లావణ్య జీవన్, మాజీ అధ్యక్షులు భవాని రమేష్, సుంకరబోయిన మహేష్ కుమ్మరి కృష్ణ సారా శ్రీనివాస్ మందుముల ఆంజనేయులు,నర్సిలు, అంబటి అంతయ్య,భవాని అశోక్, దుబ్బా రమేష్, పట్నం శ్రీహరి, దాదిగుడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దాది శ్రీనివాస్, గంగూ కుమార్, మోత కృష్ణ,యెంకిరి గారి రవి, గువ్వ విష్ణు, ఉట్ల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు పూజరి రాజు, దాది రమేష్ , కొరివి ఆంజనేయులు, కర్రె పోచయ్య , బండి వెంకటేష్, యాట నర్సింలు, పూజరి భిక్షపతి ,దాది రాజు, వడ్డే పల్లి శ్రీనివాస్, దాది గిరి విరాబోయిన సాయి,ఎన్ యం యం యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లయన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశం




మల్లాపూర్, జులై 25 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆలయం యందు మల్లాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏనుగు రాంరెడ్డి అధ్వర్యంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల లయన్స్ క్లబ్ భవన నిర్మాణానికి క్లబ్ సభ్యులు తీర్మానించారు. భవిష్యత్ లో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాల ప్రణాళిక రూపొందించడం జరిగింది. అనంతరం లయన్ సభ్యులందరూ కలిసి మొక్కలు నాటారు. అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ గ్రామాన లయన్స్ క్లబ్ సేవలను విస్తృతంగా చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సాధుల వెంకట స్వామి, బొయిని సిద్దయ్య, మాజీ జెడ్పి శివ శ్రీనివాస్, ఛటర్ ప్రెసిడెంట్ దేవ మల్లయ్య, మాజీ అధ్యక్షులు రుద్ర రాంప్రసాద్, పిఆర్ఓ ముత్యాల రమేష్, లియో క్లబ్ ముస్కరీ రాహుల్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా మహమ్మారిని వెంటనే శాశ్వతంగా పారద్రోలాలి



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక దేవి ని దర్శించుకున్న కోలన్ శంకర్ రెడ్డి. శ్రీశైలంలో నెలకొని ఉన్న జ్యోతి లింగాలలో పవిత్రమైన మల్లికార్జున భ్రమరాంబిక దేవి దర్శనమును మిత్రులతో కలిసి కొలన్ శంకర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయ్యా... (మల్లికార్జున స్వామి) అమ్మ... (భ్రమరాబింక దేవి) వర్లను కోరుకుంటూ ఈ తెలంగాణా నుండి యావత్తు సమాజాన్ని నుండి కరోన మహమ్మరిని వెంటనే శాశ్వతంగా పారద్రోలి యావత్తూ ప్రజలను సుఖశాంతులతో ఉండే విధంగా చూడాలని ప్రత్యేక పూజసలు నిర్వహించారు. వచ్చే 2023 సం.లో తెలంగాణలో నీ హిందుత్వము తో బిజెపి ప్రభుత్వం వచ్చే విధం గా ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో శ్రీ డొంతుల సుధాకర్ రెడ్డి, పోచి రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్ ఉజ్వల్ రెడ్డి ,నర్సింహ తడిరులు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కోతకుర్మ మంగమ్మ శివకుమార్



ఇబ్రహీంపట్నం, జులై 25. ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీం పట్నం మున్సిపాలిటీ పరిధిలో శ్రీమాన్ మహంకాళి బోనాల జాతరకు ఆదివారంవిచ్చేసిన తుర్కయంజాల్ కౌన్సిలర్ . రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్ ల ఫోరం జిల్లా అధ్యక్షురలు కొత్త కుర్మా మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ టి పి సి సి కార్యదర్శి కొత్త కురుమశివకుమార్ దంపతులు. కుటుంబసమేతంగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా ప్రతి ఒక్కరూ కరోన నిబంధనలు పాటించి బోనాల ఉత్సవాలను జయప్రదం చేయాలని, అమ్మవారి కృపాకటాక్షాలు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరికీ ఆశీర్వాదం ఉండాలని కోరుతున్నామని ఈ కార్యక్రమంలో పదో వార్డు కౌన్సిలర్ అనురాధ దర్శన్ యశ్వంత్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎలక్షన్స్ వస్తే నే పతకాలు గుర్తొస్తాయి

## ఈ రోజు చెప్పిన మాట రేపుండదు: మధిర సిపిఎం పార్టీ

మధిర జులై 25, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీ కెసిఆర్ చెప్పింది ఇప్పటిదాకా అమలు చేస్తారా మరి ఇప్పుడు అమలు చేస్తారా%జూవీ% మధిర డివిజన్ కన్వీనర్ చింతలచెర్వు కోటేశ్వరరావు ఎన్నికలు వస్తే చాలు కెసిఆర్ గారికి పథకాలు గుర్తు వస్తాయని సీ.పీ.ఎం మధిర డివిజన్ కన్వీనర్ చింతలచెర్వు కోటేశ్వరరావు అన్నారు. సుందరయ్య శాఖ మహసభలో మాట్లాడుతూ :తెలంగాణ రాష్ట్రంలో కొత్త పథకాన్ని అమలు చేస్తానని దళితులకు అండగా నేనున్నానంటూ దళిత బందు పథకం అమలు చేస్తున్నారని చెబుతున్న కేసీఆర్... చాక్లెట్ని చేతిలో పెట్టి దిని పంచు అయితే ఎలా ఉంటుందో.. అలాగే తెలంగాణ రాష్ట్రంలో దళిత బందు పథకం.. మరి జిల్లాకు ఎంత. నియోజకవర్గానికి ఎంత. మండలాలకు ఎంత అసలు ఎలక్షన్లప్పుడు చెప్పింది చేశారా. దళితులకు మూడు ఎకరాల భూమి ఎక్కడరేపు దళిత బంధు పథకం కూడా ఎక్కడ అనే పరిస్థితి వచ్చే అవకాశముంది అలాగే తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపిన కె.చంద్రశేఖర్ రావు రాష్ట్రాని అభివృద్ధి చేసింది ఏమీ లేకపోగా కొన్ని వేల కోట్లు అప్పు చేసి ప్రజల పై భారాలు మోపారు.. ఇప్పుడు ఆ అప్పులు చాలక రాష్ట్రం లో ఉన్న ప్రభుత్వ భూములను అమ్మే ప్రయత్నం చేస్తున్నారని దానిని వెంటనే విరమించుకుని పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కట్టించి ఇవ్వాలని తెలిపారు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలిపిన వాటిని వెంటనే అమలు అమలు చేయాలి.. పెరుగుతున్న నిత్యావసర ధరలను అదుపు చేయాలని పేర్కొన్నారు.. ఈ శాఖ మహాసభకు సిపిఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యులు తేలప్రోలు రాధాకృష్ణ, మండవ కృష్ణారావు, పడకంటి మురళి, వడ్రాణపు మధు, సుందరయ్య నగర శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారుసుందరయ్య నగర్ శాఖ కార్యదర్శిగా పాటిబండ్ల వెంకట్ రావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శికి %డ% ఎన్నికైన సభ్యులుకు మధిర టౌన్ కమిటీ అభినందనలు తెలిపారు




## కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకున్న మేయర్



బాలాపూర్, జులై 25, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం అమ్మవారికి బోనం సమర్పించుకున్న కార్పొరేషన్ మేయర్. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 19 వ డివిజన్ కార్పొరేటర్ రామోజీ అమితా శ్రీశైలం చారి ఆధ్వర్యంలోనీ శ్రీ సాయి నగర్ కాలనీలో ఈదమ్మ గుళ్లో బోనాలు కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. కుటుంబ సభ్యులతో కలిసి బోనం చేసి అమ్మవారికి సమర్పించారు. యావత్ తెలంగాణ ప్రజలతోపాటు కార్పొరేషన్ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కె శ్రీరాం రెడ్డి, కుటుంబ సభ్యులు, కాలనీ అధ్యక్షుడు రాంరెడ్డి, కాలనీ సభ్యులు బాల్ రెడ్డి, పాపయ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ మాజీ ఎమ్మెల్యే మస్కు నరసింహ ప్రథమ వర్ధంతి సభ



ఇబ్రహీంపట్నం జులై 25 ప్రజాపాలన ప్రతినిధి :ఈ నెల 27 వ తేదీన శాస్త్ర పంక్షన్ హాల్ లో వుంటుంది ఈ యొక్క వర్ధంతి సభ ను జయప్రదం చేయగలరని ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి జంగిలీ రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ నరసింహ విద్యార్థి దశలోనే ఉద్యమాల పోరు బాట పట్టి భూమి కోసం భక్తి కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దున్నే వానికి భూమి కావాలంటూ పేదల పక్షాన నిలబడి ఎర్రజెండాను చేతబట్టి పదపదమంటూ సాధించిన ఘనత నరసింహ కు దక్కిందని అన్నారు. ఈ వర్ధంతి సభ లో ప్రజానాట్యమండలి కళాకారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయని తెలియజేసారు. తేదీ జులై 25 ప్రజాపాలన ప్రతినిధి

## స్మశాన వాటిక స్థలం కోసం కలెక్టర్ కు వినతి పత్రం



ఇబ్రహీంపట్నం జులై 25 ప్రజాపాలన ప్రతినిధి :మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీ కి ఉన్న స్మశానవాటిక (కబరేస్తాన్) చిన్నది కావడం తో రానున్న రోజుల్లో ఇబ్బంది కలుగుతుందని గుర్తించి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షం లో స్మశానవాటిక కి స్థలం కేటాయించాలని రంగరెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ కి ముస్లిం తెరాస నాయకులు కాజు మొహమ్మద్ మరియు తెరాస నాయకుడు మస్కు రమేష్ లు వినతి పత్రం ఇచ్చారు . ఈ సమస్యను గుర్తించి స్థానిక ఆర్డీవో తో మాట్లాడి త్వరలో స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే వివరించారు . జిల్లా పరిపాలన అధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, తెరాస మండల ప్రధాన కార్యదర్శి పశ్చా బాషా, కరింగు యాదయ్య, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవయే మా లక్ష్యం సేవ యే మా మార్గం



మధిర, జులై 25 ప్రజాపాలన ప్రతినిధి :కరోనా వ్యాధి రాకుండా ఆనందయ్య గారి మందు పంపిణ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మధిర పట్టణం లో స్థానిక ఆర్ వి కాంప్లెక్స్ మెయిన్ రోడ్డు నందు కరోనా వ్యాధి రాకుండా నెల్లూరు ఆనందయ్య గారి మందు ఈరోజు ముఖ్య అతిధిలు పెద్దలు రంగా హనుమంతరావు దేవి శెట్టి రంగారావు , చేతుల మీదుగా పంపిణీ జరిగినది. ఆనందయ్య గారి మందు కు ఆర్థిక సహకారం అందించినవారు వాసవి ట్రస్ట్, సెక్రటరీ ఖమ్మం రాయపూడి రమేష్ . ఈ కార్యక్రమం పల్లపోతు ప్రసాద్ రావు, అధ్యక్షతన నిర్వహించినారు , ఈ కార్యక్రమంలోమిరియాల కాశీ విశ్వేశ్వర రావు, యర్రా లక్ష్మణ్, చారు గుండ్ల నరసింహమూర్తి,షేక్ జహంగీర్, బసవరాజు వాసుదేవరావు , భాహటం వెంకట రాజు, దోసపాటి వెంకట సోమేశ్వర రావు, పల్లపోతు నరసింహారావు , దూపుకుంట్ల లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## ద్వారకా తిరుమల చిన వెంకన్న ఆలయంలో అగ్నిప్రమాదం



ఏలూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల చిన వెంకన్న ఆలయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఆలయం వాయువ్య మండపం వెనుక పాత కేశఖండన శాల సమీపంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా భారీ శబ్దాలతో మంటలు వ్యాపించాయి. దీంతో ఆ ప్రదేశం చుట్టుపక్కల ఉన్న వారు తీవ్ర భయాందోళనలకు లోనయ్యారు. వెంటనే స్పందించిన ఆలయ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో మంటలు ఆగిపోయాయి. అయితే ఈ ప్రమాదం జరిగిన ప్రదేశం కింద భాగంలో భక్తుల సంచారం లేక పోవడం, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## తుక్కుగూడ గ్రామంలో శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల పండుగ



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : తుక్కుగూడ గ్రామంలో శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులతో పాటు యువ నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజ చేయించారు.

## బారీ వర్షంతో పొలంలోకి పొంగిపొర్లిన వరదనీరు

### కయ్యలు ఇసుక మేటలు కొట్టుకు పోయిన పొలం




మల్లాపూర్, జూలై 25 (ప్రజాపాలన ప్రతినిధి): మల్లాపూర్ మండలం గొర్రెపల్లి గ్రామంలో బోడ లక్ష్మీ నర్సయ్య పొలం బారి వర్షాల వరద నీటితో పొలం కొట్టుకుపోయి పొలంలో కయ్యలు ఇసుక మెటలు మిగిలాయి. వ్యవసాయ బావి ఇసుక మరియు మట్టితో నిండిపోయి పంపు మోటారు కూడా కాలిపోయింది. సదరు రైతు ప్రభుత్వ సహాయం కోసం ఎదిరిచూస్తున్నారు.

## ఇబ్రహీంపట్నం మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న నియోజవర్గంలోఇబ్రహీంపట్నంభువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కృష్ణమాచారి



ఇబ్రహీంపట్నం జులై 25 ప్రజాపాలన ప్రతినిధి. :ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో శ్రీమాన్ మహంకాళి బోనాల జాతరకు భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణమాచారి హాజరై ఆదివారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు జలమోని రవీందర్, మున్సిపల్ అధ్యక్షులు జట్కా రామ్ రెడ్డి ,భువనగిరి పార్లమెంటు యువతఅధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, కాసోజు వీరాచారి, జరిగే వెంకటేష్,రానా దగ్గుపాటి ప్రభాకర్, యాంజల్ మున్సిపల్ అధ్యక్షులు రావుల వీరేశం, యంజాల్ ప్రధాన కార్యదర్శి మున్సిపల్ కార్యదర్శి కొండ్రు కృష్ణ, ఇంద్రసేన, మురళి తదితరులు పాల్గొనరు.

## చెరువు తెగి నష్టపోయిన గొర్రెపల్లి రైతులు - ప్రభుత్వ సహాయమే శరణ్యం



మల్లాపూర్, జూలై 25 (ప్రజాపాలన ప్రతినిధి): బారి వర్షాలతో చెరువు తెగి మెయిన్ రోడ్డుకు క్రింది భాగంలో ఒర్రెకు ప్రక్క భాగంలో ఉన్న వీర నర్సయ్యకు చెందిన నక్కల సాయి నూతి ఒర్రె యొక్క ఒడ్డు తెగి ఇసుక మరియు మట్టిలో కుదుకుపోయింది బావి మోటారు కాలిపోయింది. అలాగే రోడ్డుకు రొడ్డానికి పై భాగంలోఉన్న తలారి గంగానర్సయ్య పొలం పూర్తిగా కొట్టుకు పోయింది సదరు రైతులు ప్రభుత్వ సహాయం కోసం ఎదిరి చూస్తున్నారు. వీరితో పాటు గ్రామంలో చామంది రైతుల పరిస్థితి ఇలాగే దయాణీయంగా మారింది గ్రామంలో నష్టపోయిన రైతులందరిని ఆదుకోవాలని రైతులందరు విజ్ఞప్తి చేసారు.

# ప్రారంభించిన నెలరోజులకే పగిలిపోయిన తారురోడ్డు

## నాణ్యత ప్రమాణాలు పాటించని అధికారులు: సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవి

మధిర జులై 25, ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని దెందుకూరు నుండి అంబారుపేట మీదుగా మాటూరుపేట వరకూ 8 కోట్ల రూపాయలతో ఆయా గ్రామాల రైతులకు ఉపయోగపడేలా అధికారుల పర్యవేక్షణ లో తారు రోడ్డు నిర్మించారు. గత నెల 25 న దానిని ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు ప్రారంభించారు.కానీ ప్రారంభించిన నెలరోజుల లోపే రోడ్డు పై అక్కడక్కడ పగుళ్ళు ఏర్పడటం చూస్తుంటే అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనబడుతుందని బెజవాడ రవి విమర్శించారు. మధిరలో అభివృద్ధి ముసుగులో జరుగుతున్న పనులు కేవలం కొంతమంది కాంట్రాక్టర్లకు ఆర్థికపరంగా వరంలాగా ప్రజలకు శాపం లాగా మారిందని విమర్శించారు. అలాగే దేశినేనిపాలెం నుండి ఇల్లూరు వరకూ తారు రోడ్ వేశారు ఇదికూడా రైతులకు ఉపయోగపడే రోడ్డు. కానీ దేశినేనిపాలెం ఊరి మొదట్లో నిర్మించాల్సిన కల్వర్టును పూర్తి చేయకపోవడం వలన రైతులకు వ్యవసాయ పనులకు తీవ్ర ఇబ్బంది కల్గుతుందని కావున అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని రైతుల పక్షాన బెజవాడ రవి డిమాండ్ చేశారు.అస్సలు మధిర ప్రాంతంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న పనులను చేసే కాంట్రాక్టర్ల అధికారులు చెప్పినట్లు చేస్తున్నారా లేకపోతే కాంట్రాక్టర్లు చెప్పినట్లు అధికారులు వింటున్నారా అని అధికారులను బెజవాడ రవి సూటిగా ప్రశ్నించారు.త్వరలో కలసి వచ్చే రాజకీయ పార్టీలను కలుపుకొని మధిర ప్రాంతంలో జరిగే పనులను వాటి నాణ్యతను పరిశీలించి ప్రజా ధనం దుర్వినియోగంగా నాశిరకంగా ఉన్న వాటిని గుర్తించి ఖమ్మం జిల్లా కలెక్టర్ గారిని అఖిల పక్ష



రాజకీయపార్టీ నాయకులతో కలసి అభివృద్ధి ముసుగులో జరుగుతున్న దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, అలాగే నాసిరకం నిర్మాణాలకు కారకులైన సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని కోరానున్నామని తెలిపారు.

## బొంపల్లి గ్రామం లో నూతన యాదవ కార్యవర్గం ఎన్నిక



పరిగి జులై 25, ప్రజాపాలన ప్రతినిధి: వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామం లో నూతన యాదవ కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గా గోవింద్ ఉప అధ్యక్షులు గా కుర్వ నర్సిములు ఎన్నుకోవడం జరిగింది.ప్రధాన కార్యదర్శి గా వి. రాములు,బి. రవి కోశాధికారి గా ఎం. రాజేష్ ను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సభ్యులు సంగయ్య, బాలరాజ్, వెంకటయ్య, నర్సింలు పాల్గొన్నారు.

## జై శ్రీమన్నారాయణ శ్రీమతే రామానుజాయ నమః



మధిర జులై 25, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీ వికాస తరంగిణి మధిర శాఖవారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయము నందు కరోనా రాకుండా ఉండటానికి మరియు వచ్చి తగ్గిన వారికి మరియు పాజిటివ్ ఉన్న వారికి కరోనా మహమ్మారి నుంచి రక్షణ పొందుటకు దివ్య సాకేతం శంషాబాద్, హైదరాబాద్ క్షేత్రము నందు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో తయారైనటువంటి ఆయుర్వేద మందును దాతలు కీర్తిశేషులు దోసపాటి లక్ష్మీకాంతమ్మ మరియు నంబూరు శివ సత్యనారాయణ ధర్మపత్ని సీతామహాలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు నంబూరు శ్రీరామమూర్తి మరియు మనవడు యషిక మనీ సర్వీసెస్ అండ్ కమ్యూనికేషన్స్ అధినేత సాయి మణికృష్ణ దిలీప్ కుమార్ అయ్యప్ప గార్ల ఆర్థిక సహకారంతో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి మధిర శాఖ అధ్యక్షులు కుంచం కృష్ణారావు, కమిటీ సభ్యులు చారు గుండ్ల నరసింహమూర్తి కురువెళ్ళ వెంకట పురుషోత్తమరావు కృష్ణ కోమటీడి శ్రీనివాసరావు దాచేపల్లి రాము, నంబూరు మురళీకృష్ణ, మహంకాళి రామకృష్ణ తిలక్, చేదే రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొనడం జరిగింది

## వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి: మాజీ ఎంపీ వివేక్ వెంకట్ స్వామి



మంచిర్యాల బ్యూరో, జులై 25, ప్రజాపాలన ప్రతినిధి:మంచిర్యాల పట్టణంలో వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాల నిమాజీ ఎంపీ వివేక్ వెంకట్ స్వామి డిమాండ్ చేశారు. ఆదివారం రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ని వరద బాదితులకు నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో అధిక వర్షాలు వలన ఎన్టీఆర్ కాలనికి వరదలు వచ్చి ఇళ్లలోకి నీరు వచ్చి నష్టపోయిన 100 బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి మాట్లాడుతూ రాష్ట్రం లో అధిక వర్షాలు కురుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ముందాస్తు చర్యలు తీసుకోకపోవడం తో పట్టణం వాసులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఎలాంటి అపద వచ్చిన సేవ కార్యక్రమాలు చేయడానికి బిజెపి ముందు ఉంటుందని తెలిపారు. వరదల వలన నష్టపోయిన ప్రతి ఒక్కరికీ నష్ట పరిహారం చెల్లించాలని , లోతట్టు ప్రాంత పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర రావు, బొయిని హరికృష్ణ, గాజుల ప్రభాకర్, పోనుగోటి రంగ రావు, రజినిష్ జైన్, పట్టి వెంకట కృష్ణ, తుల ఆంజనేయులు, రాచకొండ సత్యనారాయణ, అమిరిషెట్టి రాజు, పచ్చ వెంకటేశ్వర్లు, దయాకర్, తరుణ్, సతీష్ మరియు తతిదరులు పాల్గొన్నారు.

## నాటు బాంబు పేలడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు



వికారాబాద్ జులై 25, ప్రజాపాలన ప్రతినిధి: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో ఓ ఇంట్లో అనుమానాస్పదంగా పేలుడు జరగడంతో ఓ వ్యక్తికి తీవ్ర రక్త గాయాలైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పెద్దముల్ గ్రామానికి చెందిన బ్యాగరి యదప్ప ఇంటి ముందు అనుమానాస్పదంగా పేలుడు జరగడంతో యాదప్ప తనయుడు వెంకటేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంకటేష్ ను తాండూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. స్థానికులు నాటు బాంబు అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## దేశినేనిపాలెం గ్రామంలో ముత్యాలమ్మ బోనాలు పండుగ



మధిర, జులై 25, ప్రజాపాలన ప్రతినిధి: దేశినేనిపాలెం గ్రామంలో ముత్యాలమ్మ బోనాలు పండుగ ఆదివారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తూమాటి నర్సిరెడ్డి, రంగిశెట్టి కోటేశ్వరరావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆవుల ఝాన్సీ కిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఆరోగ్య విషయంలో కువైట్ నుండి అందరూ ఆరోగ్యంగా ఉండాలని గ్రామంలో రైతులు అందరూ బాగుండాలని వారు తెలిపారు రామకృష్ణ, మండలపు మోహన్ రావు, గ్రామ యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించడం జరిగింది.

## గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ బందు ప్రకటించాలి: రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరుగు మల్లికార్జున్



జులై 25, ప్రజాపాలన ప్రతినిధి:దళితుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన దళిత బందు లాగ వలస కార్మికులను ఆదుకోవడానికి గల్ఫ్ కార్మికుల కోసం కూడా గల్ఫ్ బందు ప్రకటించాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరుగు మల్లికార్జున్ డిమాండ్ చేశారు. ఆదివారం ప్రజాపాలన తో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ గల్ఫ్ కార్మికుల కోసం ఇచ్చిన హామీ ప్రకారం 500 కోట్ల కేటాయిస్తూ ఉత్తర్వులు జారి చేయాలన్నారు . రైతు బందు రైతు భీమా, దళిత బందు లాగే గల్ఫ్ బందు ఏర్పాటు చేసి గల్ఫ్ భీమ కూడా గల్ఫ్ లో చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షలు రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సేపూరి గోపాల్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి అమరగొండ తిరుపతి జన్నారం మండల కమిటీ అధ్యక్షులు పరకాల మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దూమల్ల ఎల్లయ్య, ప్రధానకార్యదర్శి సీపతి బాలకృష్ణ అధికార ప్రతినిధి ఎరుకల రమేష్ గౌడ్, మండల నాయకులు ఆరే సత్యం వేముల నగేష్, కామెర శివాజీ బాలసాని రాజకుమార్, సాట్ల తిరుపతి, జాడి విక్రమ్, ఎం డి అజ్మీర్ దుర్గం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రీన్ ఇండియా చాలెంజ్



మధిర జులై 25, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీ ఈరోజు మధిర టౌన్ ఆజాద్ రోడ్డు లోని ప్రముఖ సామాజిక సేవకుడు లంకా కొండయ్య బృందం ఆధ్వర్యంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారి ప్రోత్సాహంతో %వీూ% జోగినపల్లి సంతోష్ కుమార్ గారు చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్ ప్రోగ్రాంలో భాగంగా రెండవరోజు మొక్కలు నాటే కార్యక్రమం మేము సైతం మిత్రమండలితో పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ఆజాద్ రోడ్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాస్టర్ మహబూబ్ నగర్ కు చెందిన తోట సల్మాన్ రాజు హెప్సిబా దంపతులు చేతుల మీదుగా మొక్కలు నాటారు. అదేవిధంగా ప్రముఖ హెూమియో సేవకులు ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు మరియు వారి పిల్లలు మేడేపల్లి ప్రణిత, సాయి రోహన్, లంకా కరుణ లియోనా,%ఖుఅఎ% లంకా సంధ్య, కొండయ్యల చేతులు మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్బంగా కొండయ్య మాట్లాడుతూ మొక్కలే మానవాళి మనుగడకు ఆధారం. కావున ప్రతి ఒక్కరు మొక్కలు నాటటం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. జోగిన పల్లి సంతోష్ కుమార్ మొదలు పెట్టిన గ్రీన్ ఇండియా చాలంజ్ ప్రోగ్రాం మొదటి నుండీ ఏదో ఒక ప్రాంతం లో మొక్కలు నాటటం అభినందనియయం అని కొండయ్య అన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## కటుకం గణేష్ ను సన్మానించిన ఎమ్మెల్యే



కోరుట్ల, జూలై 25 (ప్రజాపాలన ప్రతినిది.): ప్రభుత్వాలు, యువజన, స్వచ్ఛంధ సంస్థలు, సామాజిక కార్యకర్తలు రక్తదానంపై యువతలో నెలకొన్న అపోహాలను తొలగించేందుకు ఎన్ని కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఇంకా కొద్ది మందిలో అలాగే సందిగ్ధం నెలకొని ఉందనీ, గత 14 సంవత్సరాలుగా కోరుట్ల ప్రాంతంలో రక్తదానంపై నిర్విరామ కృషి చేసి ఈప్రాంత యువతలో చైతన్యం పెంపొందించిన సామాజికవేత్త కటుకం గణేష్ అభినందనీయుడని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. శనివారం రోజున కోరుట్ల పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కటుకం గణేష్ ను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడ రక్తం అవసరమైనా రక్తదాత కొరకు అవసరార్థులు కటుకం గణేష్ ను సంప్రదిస్తుండడం, వారి అవసరానికి తగిన రక్తదాతను గణేష్ వెంటనే సమకూర్చడం హర్షించదగిన విషయమనీ, రక్తదాన సంధానకర్తగా ఒక విభిన్నమైన సామాజిక భాధ్యతను వహిస్తున్న కటుకం గణేష్ సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి అన్నం లావణ్య – అనీల్, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, కోరుట్ల ఎంపీపీ తోట నారాయణ మున్సిపల్ కౌన్సిలర్ జింధం లక్ష్మీనారాయణ, యువజన నాయకులు ఎండి సనావుద్దీన్, జాల వినోద్, పుప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

## నాణ్యత ప్రమాణాలు వాడాలని స్థానిక కార్పొరేటర్



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : పోచమ్మ టెంపుల్ దగ్గర సిసి రోడ్లు వేస్తున్న కాంట్రాక్టర్ల వద్ద నాణ్యత ప్రమాణాల్లో తప్పక వాడాలని స్థానిక కార్పొరేటర్ అన్నారు. మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్ లో సిర్లా హిల్స్ కాలనీలో పోచమ్మ టెంపుల్ దగ్గర సిసి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భాల్లో స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి హాజరై, కాంట్రాక్టర్లతో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. పద్మశ్రీ మన్నెమ్మ, రాజు, నారాయణ, కాలని మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా గురుపూజోత్సవం సందర్భంగా ప్రశాంత్ హిల్స్ ఫేస్ 3 కాలని లో శ్రీ రామకృష్ణ పరమహంస ప్రభత్ శాఖ కార్యనిర్వాహక వి. యాదిరెడ్డి, ముఖ్య శిక్షణ సత్యనారాయణ, నగర ప్రౌఢ ప్రముఖుల కొప్పుల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పూజోత్సవం నిర్వహించారు. ముఖ్య వక్తగా హరి గోపాల కృష్ణ స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, కీసర అరుణాచల్ రెడ్డి, మమత ప్రవీణ్ స్వయం సేవకులు అందరూ పాల్గొన్నారు.

బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?



– బి ఎస్ రాములు

సెల్: 8331966987

**(పంతొమ్మిదవ భాగం)**

## ఉత్పత్తి శక్తులు – ఉత్పత్తి సాధనాలు ఉత్పత్తి సంబంధాలు – కులం వర్గం చర్చలు

వర్గం అనే పదం ఒక పరిణామంలో ఒక తీర్పు. ఒక వ్యాఖ్యానం. ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సాధనాలు, ఉత్పత్తి సంబంధాలు, శ్రమశక్తి, పెట్టుబడి, అదనపు విలువ, పంపిణి సంబంధాలు, ఆధిపత్యం, పరాయీకరణ, దోపిడి అనే పదాలతో చర్చిస్తుంటారు. ఆ ప్రకారంగానే భారతదేశంలోని ఉత్పత్తి సంబంధాలను మార్క్స్ చర్చిస్తూ భారతదేశంలో గ్రామీణ స్వయం పోషకం ఆర్థిక వ్యవస్థ కొనసాగుతూ వచ్చిందని పేర్కొన్నారు. అది కుల వ్యవస్థకు పునాదిగా కొనసాగుతూ వచ్చింది. దీన్ని మార్క్సిస్టు పదబంధాలతో చర్చిస్తాను.

భారతదేశంలో శతాబ్దాలుగా ఉత్పత్తి శక్తులు శూద్రులు, అతిశూద్రులు, గిరిజనులు. ఉత్పతి సాధనాలు వారివే. ఉత్పత్తి సంబంధాల్లో గ్రామీణ సమాజంలో పరస్పరం స్వయంపోషకంగా కొనసాగాయి. ఉత్పత్తి సంబంధాలను, పంపిణీ వ్యవస్థను దాని యాజమాన్యాన్ని వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ, కర్మ, పునర్జన్మ సిద్ధాంతాలు, ఆచరణ నిర్ణయిస్తూ వచ్చాయి. బ్రాహ్మణులు, క్షత్రి యులు, వైశ్యులు, ఉత్పత్తిలో ఎప్పుడూ పాల్గనలేదు. కానీ ఉత్పత్తి పంపిణిలో సింహభాగం వారికే చెందాలని శూద్రులు, అతిశూద్రులు పై మూడు వర్ణాలకు సేవ చేయాలని నిర్దేశించారు.

**వర్ణ కుల వ్యవస్థల పునాదిగా...:**

ఇలా ఉత్పత్తి పరాయీకరణ, దోపిడి జరగడానికి వర్ణ కుల వ్యవస్థలు కొనసాగుతూ వస్తున్నాయి. కనుక కుల వ్యవస్థ, వర్ణ వ్యవస్థ, కర్మ, పునర్జన్మ తాలూకు సిద్ధాంతాలు, ఆచరణ పర్యవసానంగా ఉత్పత్తి సంబంధాల యాజమాన్యం, ఆధిపత్యం అనేవి వర్గాలను సృష్టిస్తున్నాయి. ఇలా కులం, కుల వ్యవస్థ అనేవి ఉత్పత్తి సంబంధాల నుండి వర్గాలను సృష్టిస్తున్న తల్లి. వర్గం అనేది అది కంటున్న బిడ్డ. ఇలా కులానికి, వర్గానికి మధ్య ఉండే సంబంధం తల్లీ పిల్లల సంబంధం. కులం, వర్గాలను కంటున్నది.

వర్గం అనే పదం సామాజిక సంబంధాల, ఉత్పత్తి సంబంధాల క్రమం సాగిన క్రమంలో అంతిమంగా వెలువడే ఒక తీర్పు. క్రమం తెలీకుండా తీర్పు గురించి మాట్లాడ్డం విషయం తెలీకుండా మాట్లాడ్డమే. కనుక వర్గం అనే పదంతో చర్చలు చేసే వాళ్ళకు మార్క్సిజంలోని క్యాపిటల్, అది చర్చించిన ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలు, ఉత్పత్తి సాధనాలు, అదనపు విలువ, ఉత్పత్తి పంపిణి, పరాయీకరణ, దోపిడి, ఆధిపత్యం అనే అంశాలు తెలియవు. ఈ పదాలతో చర్చలు చేసే వారికి కొంతమేరకు మార్క్సిజం తెలుసు అని అంగీకరించవచ్చు. అంతేగానీ వర్గం, వర్గ దృక్పథం అనే పదాలతో చర్చించే వారికి అసలు మార్క్సిజం అక్కర్లేదని తాము చెప్పదల్చుకున్నది చెప్పడానికి ఆ పదాన్ని ఉపయోగించు కుంటున్నారని చెప్పవచ్చు. కుల సమస్య, కులాల మధ్య అంతరాలు, కుల వివక్ష, కుల నిర్మూలన, ఉత్పత్తి సంబంధాలు చర్చలో వర్గం అనే పదాన్ని దూర్చి మాట్లాడ్డం వారికి మార్క్సిజం పట్ల ముఖ్యంగా మార్క్సిస్టు రాజకీయ అర్థ శాస్త్రం పట్ల ఏ మాత్రం అవగాహన లేదని అర్థం. అందువల్ల వర్గం అనే పదంతో కులం అనే చర్చను పూర్వపక్షం చేయాలని చేసే వాళ్ళు మౌలికంగా మార్క్సిజం ఏ, బి, సి, డిలు తెలుసుకోకుండా తెలిసినట్టు ప్రవర్తిస్తున్న వాళ్ళే.

ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సాధనాలు, ఉత్పత్తి సంబంధాలు, అదనపు విలువ, పంపిణి, పరాయీకరణ అనేవి సామాజిక సంబంధాలను నిర్ణయిస్తాయి అని మార్క్సిజం, క్యాపిటల్ అభిప్రాయపడింది. అయితే ఉత్పత్తి సంబంధాలు రెండు రకాలు. ఒకటి ప్రకృతితో సహజ వనరులతో పని చేసే ఉత్పత్తి సంబంధాలు. రెండు మానవుల పునరుత్పత్తి సంబంధాలు. ఈ రెండు సంబంధాలను శతాబ్దాలుగా కులమే నిర్ణయిస్తూ వస్తున్నది. వర్గం అనేది కేవలం ఉత్పత్తి సంబంధాలకే పరిమితమైన పదం. కులం అనేది ఇలా రెట్టింపు అర్థాన్ని, క్రమాన్ని కలిగి ఉంది. అందువల్ల కులం అనేది రెండు అంశాలను చెబితే వర్గం అనేది కేవలం ఒకే అంశాన్ని చెపుతుంది. మార్క్సిజం మానవుల పునరుత్పత్తి సంబంధాలను అనగా స్త్రీ, పురుష సంబంధాలను, కుటుంబ వ్యవస్థను, పిల్లల పెంపకాన్ని, పితృస్వామిక, పురుషాధిపత్య సామాజిక సంబంధాలను, పరిణామాలను విడిగా, ప్రత్యేకంగా పరిశీలించాల్సి వచ్చింది. కులం అనేది రెంటినీ ఏకకాలంలో పరిశీలిస్తూ వచ్చింది, నిర్దేశిస్తూ వచ్చింది. ఇలా వర్గం అనేది ఒక వ్యాఖ్యానం మాత్రమే. కులం అనేది వాస్తవంగా జీవితంలో, ఆచరణలో, ఉత్పత్తి సంబంధాల్లో, పునరుత్పత్తి సంబంధాల్లో కొనసాగుతూ వస్తున్న అంశం. ధనవంతులు, పేదలు అని చర్చిస్తుంటారు. ఇది మార్క్సిజం పదజాలంలో ఇది అలా చర్చించరు. పాలకవర్గం, పాలిత వర్గం, దోపిడీ వర్గం అంటూ మార్క్సిజంలో చర్చిస్తుంటారు.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)


# పాలు ఇష్టపడని వారు కాల్షియం కోసం ఈ ఆహారాలను తీసుకోవచ్చు

మన శరీరానికి కాల్షియం చాలా అవసరం. ముఖ్యంగా నలభై ఏళ్ళ తర్వాత ఎముకల్లో బలం తగ్గడం వల్ల ప్రమాధాలు జరిగినప్పుడు త్వరగా ఎముకలు విరుగుతుంటాయి. లేదా ఎప్పుడూ కీళ్ళ నొప్పులతో బాధపడుతుంటారు. పాలలో కాల్షియం పుష్కలంగా ఉన్నాయి. కానీ చాలా మందికి ఈ పాలు తాగడం ఇష్టం ఉండదు. కానీ పాలు తాగకపోవడం వల్ల వయసైన తర్వాత అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. మీకు పాలు నచ్చకపోతే, శరీరానికి కాల్షియం రావడానికి సహాయపడే కొన్ని ప్రత్యామ్నాయ ఆహారాలు ఉన్నాయి. అవి ఏమిటో ఈ వ్యాసంలో మీకు తెలియజేస్తాము. కాల్షియం పొందడానికి పాలకు బదులుగా తినే కొన్ని ఇతర ఆహారాలు క్రింద ఉన్నాయి: అరటి: మీరు పాలు తాగకూడదనుకుంటే, బదులుగా అరటిపండు తినవచ్చు. ఈ విధంగా శరీరానికి అవసరమైన కాల్షియం లభిస్తుంది. 1 అరటిలో సుమారు 6 మి.గ్రా కాల్షియం లభిస్తుంది. కనుక ఇది పాలకు సమానం. మీకు ఎప్పుడూ జలుబు చేసినట్లు అనిపిస్తుందా? వాతావరణంలో మార్పుల వల్లే కాదు..ఈ ఆరోగ్య సమస్యల వల్ల కూడా కావచ్చు వోట్మీల్: వోట్మీల్ లో అధిక కాల్షియం ఉండదు, కానీ ఇది ఇతర పదార్థాలతో కలపడం ద్వారా కాల్షియం మొత్తాన్ని పెంచుతుంది. మీ శరీరానికి కాల్షియం జోడించవచ్చు. బాదం పాలు: మీకు ఆవు పాలు రుచి నచ్చకపోతే లేదా దాని వాసన నచ్చకపోతే, మీరు బాదం పాలను కూడా తాగవచ్చు. కాల్షియంతో పాటు, ఇందులో విటమిన్–ఇ, ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి, ఆరోగ్యానికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయి. మీ పొట్ట సమస్యలను పరిష్కరించడానికి మూడు నిమిషాల్లో తయారుచేయగల ఈ టీని తాగండి...! బీన్స్: ఈ కూరగాయలో కాల్షియం మరియు ప్రోటీన్ పుష్కలంగా ఉన్నాయి. మీ జీర్ణక్రియకు ఇది చాలా సహాయపడుతుంది. బీన్స్ తినడానికి ఉత్తమ ఎంపిక ఏమిటంటే మీరు దీనిని ఫ్రూట్ మరియు సలాడ్ గా అందించవచ్చు. ఆరెంజ్: విటమిన్–సి నారింజలో పుష్కలంగా ఉంటుంది, అందరికీ తెలుసు. ఇతర పండ్లతో పోలిస్తే విటమిన్ సి మాత్రమే కాకుండా నారింజలో కాల్షియం కూడా చాలా ఎక్కువ. కాబట్టి పాలకు బదులుగా మీరు నారింజ కూడా తినవచ్చు. తెలుపు నువ్వులు: తెలుపు నువ్వులు రుచిలోనే కాకుండా ఆరోగ్యంలో కూడా చాలా మంచిది. మీరు నువ్వులను తరచూ తింటుంటే, మీ శరీరానికి తగినంత కాల్షియం వస్తుందని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అదనంగా నువ్వుల రసం తీసుకోవచ్చు. సోయా పాలు: సోయా పాలలో ఆవు లేదా గేదె పాలు కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. మీకు గేదె లేదా ఆవు




పాలలో అలెర్జీ ఉంటే, మీరు సోయా పాలు తాగవచ్చు. దీని పెరుగును లస్సీని తయారు చేయడం ద్వారా ఉపయోగించ వచ్చు. గ్రీన్స్: ఆకుకూరలు ఆరోగ్యానికి ఉత్తమమైనవిగా భావిస్తారు. మీకు ఆకుకూరలు నచ్చకపోయినా, సుగంధ ద్రవ్యాలు(మసాలా దినుసులు) లేదా జున్ను ఉపయోగించి వాటిని పెద్దమొత్తంలో తినడానికి ప్రయత్నించండి. పన్నీర్: పన్నీర్ తినడం కాల్షియం లోపాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. 1 కప్పు పన్నీర్‌లో సుమారు 130 మి.గ్రా కాల్షియం లభిస్తుంది. దీన్ని ఇష్టపడని వారు చాలా తక్కువ మరియు మధ్యలో ఉన్నారు. కనుక దీనిని హాయిగా తినవచ్చు. ఆవాలు గ్రీన్స్: ఆవపిండిలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఒక కప్పు ఆవపిండిలో 40 మి.గ్రా కాల్షియం ఉంటుంది. పాలకు బదులుగా, మీరు ఈ పొట్లకాయ లేదా పచ్చడి వడ్డించవచ్చు.

## మీ థైరాయిడ్ గ్రంథి ఆరోగ్యంగా ఉండటానికి మీరు తినవలసిన సాధారణ ఆహారాలు ఏమిటో మీకు తెలుసా?




థైరాయిడ్ గ్రంథి మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో ఒకటి. దీని ఆరోగ్యకరమైన పనితీరు మన మొత్తం ఆరోగ్యానికి అవసరం. థైరాయిడ్ గ్రంథి యొక్క ఆరోగ్యకరమైన పనితీరులో మన ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సీతాకోకచిలుక ఆకారంలో ఉన్న ఈ అవయవం మన మెడ ముందు కూర్చుని శరీర ఉష్ణోగ్రత, శ్వాసక్రియ, హృదయ స్పందన రేటు, శరీర బరువు మరియు మహిళల్లో రుతు చక్రం వంటి ముఖ్యమైన శారీరక విధులను నియంత్రిస్తుంది.

థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయడానికి ఆరోగ్యకరమైన ఆహారం అవసరం. జీవక్రియ వ్యవస్థను బలోపేతం చేయడానికి మన ఆహారం ఆరోగ్యంగా ఉండాలి, ఇది సరైన థైరాయిడ్ పనితీరును నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. థైరాయిడ్ గ్రంథి ఆరోగ్యాన్ని ఏ ఆహారాలు పెంచుతాయో ఈ పోస్ట్‌లో చూడవచ్చు.

**పెరుగు**

విటమిన్ డి మరియు ప్రోబయోటిక్స్ తో సమృద్ధిగా ఉన్న పెరుగు థైరాయిడ్ గ్రంథి యొక్క మంచి ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుంది. ఇది థైరాయిడ్ అసమతుల్యతతో తరచుగా బాధపడే మన గట్లోని మంచి బ్యాక్టీరియాను సమతుల్యం చేస్తుంది.

**సాల్మన్**

సాల్మన్ మన జీవక్రియను పెంచే ఉత్తమ మత్స్య. సాల్మన్ ఒమేగా – 3 కొవ్వు ఆమ్లాలను కలిగి ఉంటుంది, ఇది శోథ నిరోధక లక్షణాలను పెంచుతుంది. ది జర్నల్ ఆఫ్ న్యూట్రిషనల్ బయోకెమిస్ట్రీలో నిర్వహించిన ఒక అధ్యయనంలో, సాల్మన్ వినియోగం మంటను తగ్గించడంలో అత్యంత ప్రభావవంతంగా ఉన్నట్లు కనుగొనబడింది.

**ఆలివ్ నూనె**

ఆరోగ్యకరమైన నూనెలు వంటి ఆహార కొవ్వులు మన శరీరం యొక్క సరైన పనితీరుకు మరియు బరువు తగ్గడానికి ముఖ్యమైనవి. సరైన రకమైన కొవ్వులు మరియు నూనెలను తీసుకోవడం జీవక్రియను పెంచుతుంది, ఆకలిని తగ్గిస్తుంది మరియు అదనపు కేలరీలను కాల్చేస్తుంది. ఆలివ్ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు నిండి ఉన్నాయి, ఇవి క్యాన్సర్ మరియు బోలు ఎముకల వ్యాధి వంటి అనేక వ్యాధులతో పోరాడతాయి మరియు మన రక్తంలో సెరోటోనిన్ను పెంచుతాయి.

**గ్రీన్ టీ**

గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి శరీరం నుండి కొవ్వు కణాలను విడుదల చేయడానికి సహాయపడతాయి. ఇది మన కాలేయం కొవ్వును శక్తిగా మార్చడానికి సహాయపడుతుంది, తద్వారా జీవక్రియ పెరుగుతుంది. గ్రీన్ టీ ఒక అద్భుతమైన కొవ్వు బర్నర్. కాబట్టి ఒకటి లేదా రెండు కప్పులు తీసుకోవడం ప్రయోజనకరం.

**గుడ్డు**

గుడ్డులోని తెల్లసొనలో కేలరీలు తక్కువగా ఉంటాయి, కొవ్వు తక్కువగా ఉంటుంది మరియు ప్రోటీన్ అధికంగా ఉంటుంది, ఇది మన జీవక్రియకు మంచిది. దీని పచ్చసొనలో కొవ్వు కరిగే విటమిన్లు, ముఖ్యమైన కొవ్వు ఆమ్లాలు మరియు కోలిన్ వంటి అనేక జీవక్రియ పోషకాలు ఉన్నాయి, ఇది మీ కాలేయం చుట్టూ కొవ్వు నిల్వ చేయడానికి మా శరీరాన్ని ప్రేరేపించే జన్యు యంత్రాంగాన్ని దాడి చేస్తుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, రోజుకు రెండు గుడ్ల మితమైన వినియోగం మన శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపదు మరియు శరీరం యొక్క లిపిడ్ వ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**అయోడిన్ అధికంగా ఉండే ఆహారాలు**


మీ ఆహారంలో అయోడిన్ జోడించడానికి, మీరు గుడ్లు, పాలకూర, వెల్లుల్లి మరియు నువ్వులతో పాటు సీఫుడ్ మరియు సీఫుడ్ను జోడించవచ్చు.

పుట్టగొడుగులు, మాంసం, పొద్దుతిరుగుడు విత్తనాలు మరియు సోయాబీన్స్ చేర్చడం ద్వారా మీ ఆహారంలో సెలీనియం మొత్తాన్ని పెంచండి. జింక్ పోషణను పెంచడానికి బఠానీలు, అక్రోట్లను, తృణధాన్యాలు మరియు బాదంపప్పులను మీ ఆహారంలో చేర్చండి.

**ఐరన్**

థైరాయిడ్ ఆరోగ్యంలో ఐరన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందువల్ల గుల్లలు, కాయధాన్యాలు మరియు గుమ్మడికాయ గింజలను మంచి పరిమాణంలో ఉంచాలని సిఫార్సు చేయబడింది.

## గుండె ఆరోగ్యం ప్రమాదంలో ఉందని తెలిపే కొన్ని హెచ్చరిక సంకేతాలు!



మానవ శరీరంలో ముఖ్యమైన అవయవాలలో గుండె ఒకటి. శరీరం ఆరోగ్యంగా ఉండటానికి ఇది కొన్ని ముఖ్యమైన విధులను కూడా చేయగలదు. అయితే, ప్రస్తుత పేలవమైన ఆహారపు అలవాట్లు మరియు నిశ్చల జీవనశైలి గుండె ఆరోగ్యాన్ని క్షీణిస్తున్నాయి. 2020 నాటికి కూడా, గుండె జబ్బులు ప్రపంచవ్యాప్తంగా మరణానికి ప్రధాన కారణం. అందువల్ల వయస్సుతో సంబంధం లేకుండా ఏదైనా శారీరక సమస్యను తీవ్రంగా పరిగణించడం చాలా ముఖ్యం. ఇటీవలి కాలంలో కూడా చాలా మంది గుండెపోటుతో మరణించారు. కోవిడ్ –19 మరియు గుండె జబ్బులు కోవిడ్ –19 సంక్రమణతో పోరాడుతున్నప్పుడు, కరోనా వైరస్ గుండెకు దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక నష్టాన్ని కలిగిస్తుందని వివిధ అధ్యయనాలు కనుగొన్నాయి. ఒకటి కంటే ఎక్కువ గుండె జబ్బులు ఉన్నవారిలో ఈ వైరస్ తీవ్రమైన సమస్యలను కలిగిస్తుందని కూడా తెలుసు. వృద్ధులు వైరస్ బారిన పడే అవకాశం ఉందనే ప్రాథమిక నమ్మకానికి విరుద్ధంగా, యువకులు కూడా ఇప్పుడు ఈ వ్యాధి కారణంగా తీవ్రమైన గుండె సమస్యలతో బాధపడుతున్నారు. మీకు ఎప్పుడూ జలుబు చేసినట్లు అనిపిస్తుందా? వాతావరణంలో మార్పుల వల్లే కాదు..ఈ ఆరోగ్య సమస్యల వల్ల కూడా కావచ్చు 30 సంవత్సరాలు? మీరు ఎంత చిన్నవారైనా, శరీరంలో ఏదో లోపం ఉంటే, అది కొన్ని నిర్దిష్ట లక్షణాలను చూపుతుంది. శరీరం కొత్త కణాల తయారీని ఆపివేసే సమయం 30 సంవత్సరాలు. మీ 30 ఏళ్ళలో మీరు తీవ్రంగా తీసుకోవలసిన కొన్ని ఆరోగ్య సమస్యలు మరియు లక్షణాలను అనుభవించవచ్చు. ఒకరి గుండె ఆరోగ్యంగా లేకపోతే మరియు చాలా ప్రమాధంలో ఉందని తెలిపే కొన్ని ముఖ్య లక్షణాలను ఇప్పుడు చూద్దాం. వర్షాకాలంలో కరోనాతో ఈ ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది ... అప్రమత్తంగా ఉండండి ... ఛాతీ ప్రాంతంలో అసౌకర్యం మీరు బరువు, బిగుతు, నొప్పి లేదా ఛాతీ ప్రాంతంలో ఏదైనా కత్తిపోటు వంటి అసౌకర్యాన్ని అనుభవిస్తే, మీ గుండెకు దారితీసే రక్త నాళాలలో ప్రతిష్టంభన ఉన్నట్లు ఇది సంకేతం కావచ్చు. మీరు తరచుగా ఛాతీ ప్రాంతంలో అసౌకర్యాన్ని అనుభవిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించి దాని గురించి మాట్లాడండి. పాలు ఇష్టపడని వారు కాల్షియం కోసం ఈ ఆహారాలను తీసుకోవచ్చు వికారం మరియు గుండెల్లో మంట కొన్నిసార్లు తిన్న కొన్ని ఆహారాలు ఛాతీ ప్రాంతంలో వికారం లేదా చికాకు కలిగిస్తాయి. ఒక వ్యక్తి తరచూ దీనిని అనుభవిస్తే, గుండె చాలా ఆరోగ్యంగా ఉందని సంకేతం. గొంతు నొప్పి గొంతు నొప్పి మరియు దవడ నొప్పికి గుండె ఆరోగ్యంతో పెద్దగా సంబంధం లేనప్పటికీ, గొంతు నొప్పి మరియు దవడ నొప్పి కారణంగా ఛాతీ ప్రాంతంలో మీకు తరచుగా నొప్పి ఉంటే, అది మీ గుండె ఆరోగ్యం క్షీణిస్తుందనడానికి సంకేతం కావచ్చు. అలసట మీరు త్వరగా అలసిపోతారా లేదా కష్టపడి పనిచేయకుండా అధికంగా భావిస్తున్నారా? అలా అయితే ఇది మీ గుండె బలహీనంగా ఉందని సూచిస్తుంది. కాబట్టి అప్రమత్తంగా ఉండండి మరియు వెంటనే వైద్యుడిని సంప్రదించండి. గురక గురక అనేది ఇప్పుడు ఒక సాధారణ సమస్య, ఇది ఎక్కువ మంది యువకులను ప్రభావితం చేస్తుంది. అధిక గురక ఊపిరి ఆడటానికి సంకేతం. ఈ పరిస్థితి గుండెపై చాలా ఒత్తిడి తెస్తుంది. గమనిక హృదయాన్ని నయం చేయడం కష్టం మరియు ఇది సుదీర్ఘమైన ప్రక్రియ. ఎందుకంటే శరీరంలో గుండె ఒక సెకను కూడా విశ్రాంతి తీసుకోకుండా పనిచేసే అవయవం. కాబట్టి గుండె ఆరోగ్యంగా ఉండటానికి రోజూ వ్యాయామం చేయడం, రోజంతా అలసిపోకుండా పనిచేయడం వంటి మంచి అలవాట్లను చేసుకోండి. మీ హృదయం ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండాలని మీరు కోరుకుంటే, ధూమపానం మరియు మద్యపానానికి దూరంగా ఉండండి.


## ఎన్టీఆర్ చేతుల మీదుగా ట్రైలర్ లాంచ్

సత్యదేవ్ హీరోగా ప్రియాంక జవాల్కర్ హీరోయిన్ గా రూపొందిన తిమ్మరుసు సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. ఇప్పటికే విడుదల అవ్వాల్సిన ఈ సినిమా కరోనా కారణంగా ఆలస్యం అయ్యింది. ఓటీటీ ఆఫర్లు వచ్చినా కూడా ఈ సినిమాను థియేటర్ రిలీజ్ కు సిద్ధం చేశారు. ఈనెల 30న ప్రేక్షకుల ముందుకు థియేటర్ల ద్వారా విడుదల కాబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. తిమ్మరుసు ను ఈస్ట్ కోస్ట్ బ్యానర్ లో మహేష్ ఎస్ కోనేరు నిర్మించారు. ఈయన కళ్యాణ్ రామ్ మరియు ఎన్టీఆర్ లకు సన్నిహితులు. పీఆర్ గా చేయడంతో పాటు వలు సినిమాలను కూడా నిర్మించిన మహేష్ ఎస్ కోనేరు ను నందమూరి హీరోలు ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఇంతకు ముందు మహేష్ కోనేరు నిర్మించిన సినిమాల కోసం కళ్యాణ్ రామ్ మరియు ఎన్టీఆర్ లు తమ వంతు సహకారం అందించి ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు అయ్యారు. ఇప్పుడు తిమ్మరుసు సినిమా ట్రైలర్ ను ఎన్టీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేసేందుకు నిర్మాత సిద్ధం అయ్యాడు. ఈనెల 26వ తారీకున తిమ్మరుసు ట్రైలర్ ను ఎన్టీఆర్ సోషల్ మీడియా ద్వారా విడుదల చేయబోతున్నాడు. మహేష్ కోనేరు పై ఉన్న అభిమానంతో ఎన్టీఆర్ ట్రైలర్ విడుదలకు ఓకే చెప్పినట్లుగా తెలుస్తోంది. ఎన్టీఆర్ మరియు కళ్యాణ్ రామ్ లకు ఇప్పటికి కూడా వ్యక్తిగత పీఆర్ గా చేస్తున్న మహేష్ కోనేరు నిర్మాతగా కూడా వరుసగా సినిమాలను నిర్మిస్తున్నాడు. తిమ్మరుసు సినిమా పై




మొదటి నుండి ఆసక్తిగా ప్రేక్షకులు ఉన్నారు. సత్యదేవ్ మంచి కథలను ఎంపిక చేసుకుని మరీ సినిమాలను తెరకెక్కిస్తాడు అనే టాక్ ఉంది. అందుకే తిమ్మరుసు సినిమాతో ఆయన మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంటాడని ఇండస్ట్రీ వర్గాల వారు కూడా అంటున్నారు. శరన్ కొప్పిశెట్టి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో ట్యాక్సీవాలా హీరోయిన్ అయిన తెలుగమ్మాయి ప్రియాంక జవాల్కర్ నటించింది. ఈ సినిమా ఆమెకు చాలా కీలకం. ఇంతటి బజ్ ఉన్న సినిమా ట్రైలర్ ను ఎన్టీఆర్ చేతుల మీదుగా విడుదల చేయించడం వల్ల మరింతగా ఈ సినిమా గురించిన చర్చ సోషల్ మీడియాలో జరుగుతోంది. థియేటర్లు మూత బడి దాదాపుగా మూడు నెలలు అవుతుంది. మళ్లీ తిమ్మరుసు సినిమాతో థియేటర్లు ఓపెన్ కాబోతున్నాయి. జనాలు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో థియేటర్లకు వస్తారా అంటే డౌటే అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అయినా కూడా సినిమాపై నమ్మకంతో కంటెంట్ ఉన్న సినిమా అంటూ తిమ్మరుసును థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు నిర్మాత సిద్ధం అయ్యాడు. సినిమా విడుదల అయ్యే వరకు కూడా అనుమానమే అంటూ కొందరు కామెంట్స్ చేస్తుంటే మరి కొందరు మాత్రం సినిమా థియేటర్లలో రావడం పక్కా అన్నట్లుగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తిమ్మరుసు సినిమా తో పాటు తేజ సజ్జా హీరోగా నటించిన ఇష్క్ సినిమా కూడా ఈనెల 30వ తారీకునే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద పోటీ పడబోతున్నాయి. మరి ఇందులో ఏ సినిమా పై చేయి సాధిస్తుందో చూడాలి.

## క్రేజీ అంకుల్స్ ని ఆడిస్తున్న హాట్ యాంకర్




నేటితరం యాంకర్లలో బుల్లితెర - పెద్ద తెరలను ఏల్తున్న భామగా శ్రీముఖి సుపరిచితం. ఈ తెలుగు బ్యూటీ క్షణం తీరిక లేనంత బిజీగా కెరీర్ ని సాగిస్తున్నారు. యాంకరింగ్ లో దశాబ్ధ కాలంగా శ్రీముఖి హవాకు ఎదురే లేకుండా కొనసాగుతోంది. ఇంతకుముందు బిగ్ బాస్ - తెలుగు ఇంటి సభ్యురాలిగా కొనసాగిన శ్రీముఖి రన్నర్ గా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆ తర్వాత వరుసగా టాలీవుడ్ లో నటిగా అవకాశాలు అందుకుంటున్నారు. తాజాగా సత్తిబాబు దర్శకత్వంలో క్రేజీ అంకుల్స్ అనే సినిమాలో కథానాయికగా నటిస్తోంది శ్రీముఖి. ఈ సినిమా తన కెరీర్ కి బ్రేకింగ్ పాయింట్ అవుతుందనే హోప్ తో ఉందీ బ్యూటీ. తాజాగా ఈ సినిమా నుంచి క్రేజీ అంకుల్స్ టైటిల్ సాంగ్ ని దర్శకుడు అనీల్ రావిపూడి లాంచ్ చేశారు. ఈ లిరికల్ వీడియోలో అంకుల్స్ తో శ్రీముఖి ఎనర్జిటిక్ డ్యాన్సులు ఆకట్టుకుంటున్నాయి. అంకుల్స్ మనో- రాజా రవీంద్ర స్టెప్పులు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. శ్రీవాస్ 2 క్రియేటివ్స్ బ్యానర్పై రూపొందుతోన్న ఈ చిత్రాన్ని గుడ్ ఫ్రెండ్స్- బొడ్డు అశోక్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. త్వరలోనే విడుదలకు రెడీ అవుతోంది.

నితిన్ తోనూ ఆఫర్:

ఈ సినిమాతో పాటు శ్రీముఖి పలు చిత్రాలకు సంతకాలు చేశారు. నితిన్ తదుపరి చిత్రంలోనూ అవకాశం అందుకున్నారు. జులాయి-నేను శైలజ-జెంటిల్ మెన్ -బాబు బాగా బిజీ లాంటి తెలుగు చిత్రాల్లో శ్రీముఖి సహాయ నటిగా కనిపించారు. అదుర్స్ - అదుర్స్ 2 -మనీ మనీ-సూపర్ మామ్-సూపర్ సింగర్-జోలకటక-కామెడీ నైట్స్-బొమ్మ అదిరింది సహా ఎన్నో వైవిధ్యమైన కార్యక్రమాలతో బుల్లితెర వీక్షకులకు శ్రీముఖి సుపరిచితం. యాంకర్ రవితో పటాస్ పెద్ద సక్సెస్. ఇక ఇతర యాంకర్ల తరహాలోనే టీవీ కెరీర్ లో కొన్ని వివాదాలతోనూ శ్రీముఖి పేరు ముడిపడింది. సోషల్ మీడియాల్లోనూ శ్రీముఖి హవా కొనసాగుతోంది. ఇన్ స్టా వేదికగా నిరంతరం హాటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ అభిమానులకు టచ్ లో ఉన్నారు.

## అప్పుడలా వదులుకోవడమే కలిసొచ్చిందా శ్రుతీ?



కమల్ హాసన్ గారాలపట్టి శ్రుతిహాసన్ కంబ్యాక్ అదరగొట్టిన సంగతి తెలిసిందే. క్రాక్- వకీల్ సాబ్ లాంటి బ్లాక్ బస్టర్లు టాలీవుడ్ కెరీర్ కి హుషారు నింపాయి. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన సలార్ లో నటిస్తోంది. మరి ఈ సినిమాలో ఛాన్సెలా వచ్చింది? శ్రుతి హాసన్ నే ఎంపిక చేయడానికి కారణమేమిటి? అన్నది ఆరా తీస్తే..అప్పుడు మిస్సయినది ఇప్పుడు దక్కించుకుంది! అంటూ గుసగుస వేడెక్కిస్తోంది. టాలీవుడ్ లో ఓ భారీ డిజాస్టార్ నుంచి తప్పించుకుని ఇప్పుడీ క్రేజీ ప్రాజెక్ట్ లో ఛాన్స్ అందుకుందని తెలుస్తోంది. నిజానికి కెరీర్ ఆరంభం శ్రుతి చాలా సినిమాలను స్కిప్ కొట్టింది. అలా స్కిప్ కొట్టిన సినిమాల వివరాలు తెలిస్తే అవాక్కవ్వాల్సిందే. అప్పట్లో రాఘవలారెన్స్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రెబల్ అత్యంత భారీ కాన్వాస్ తో తెరకెక్కిన సంగతి తెలిసిందే. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘోరమైన ఫలితాన్ని చవి చూసింది. ఇందులో శ్రుతి బదులుగా తన స్నేహితురాలు మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా నటించింది. మిల్కీ బ్యూటీ పాత్రకు ఈ సినిమాలో ఎంత ప్రాధాన్యత ఉంటుందో తెలిసిందే. డాన్ అసిస్టెంట్ కుమార్తెగా రెబల్ ని హైలైట్ చేసే స్ఫూర్తివంతమైన ప్రేమికురాలిగా తమన్నా నటన ఆద్యంతం ఆకట్టుకుంటుంది. అయితే ఈ ఛాన్స్ ముందుగా శ్రుతి హాసన్ ని వరించింది. రాఘవ లారెన్స్ తనను ఒప్పించడానికి ఎంతగానో కన్విన్స్ చేసినా సున్నితంగా తిరస్కరించిందిట. అందుకు కారణంగా ఆమె బిజీ షెడ్యూల్స్ అని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

శ్రుతి అప్పటికే బిజీ నాయిక. పలు తెలుగు తమిళ్ సినిమాలతో బిజీగా ఉండటం వల్ల శ్రుతి హాసన్ కి కాల్షీట్లు సర్ధుబాటు కాకపోవడంతో అంగీకరించలేదని కోలీవుడ్ వర్గాల సమాచారం. అయితే అప్పుడు అలా కుదరకపోవడమే ఇప్పుడు కలిసొచ్చినట్లు తెలుస్తోంది. ప్రభాస్ అప్పుడు పాన్ ఇండియా స్టార్ కాదు. హీరోగా ఎస్టాబ్లిష్ అవుతోన్న సమయం. కానీ ఇప్పుడు ఆయన స్థాయి వేరు. బాహుబలి తర్వాత దేశం గర్వించదగ్గ అసాధారణ నటుడిగా ఎదిగారు. బాలీవుడ్ లో సైతం సినిమాలు చేస్తున్నారు. ఇప్పుడు అంతటి స్టార్ సరసన శ్రుతిహాసన్ సలార్ లో నటించడం మరింతగా కలిసొచ్చే అంశం. శ్రుతి హిందీ ఆడియెన్ కి సుపరిచితం కాబట్టి సలార్ కి అది ప్లస్ కానుంది.

భాగ్యలక్ష్మి యాక్షన్ క్వీన్ గా..!

సలార్‌లో శ్రుతి యాక్షన్ క్వీన్ గా కనిపిస్తుందా.. అంటే అవుననే సమాచారం. ప్రశాంత్ నీల్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా దీన్ని రూపొందిస్తున్నారు. ఇందులో ప్రభాస్ కు జోడీగా శ్రుతిహాసన్ ని ఎంపిక చేయడానికి కారణం తన పాత్ర కూడా ఛాలెంజింగ్ గా ఉంటుందట. శ్రుతి ఇందులో స్టంట్స్ చేస్తుందని ఇంతకుముందు లీకులందాయి. ఇక ఇదే మూవీలో మరో కీలక పాత్రకు వాణీ కపూర్ ని తీసుకున్నారు. ఇక ఈ సినిమా షూటింగ్ మొత్తం ఇండియాలోనే ప్లాన్ చేసారు. దీనిలో భాగంగా హైదరాబాద్- బెంగుళూరు- మైసూరు లోనే మేజర్ షెడ్యూల్స్ చిత్రీకరణ చేస్తున్నారు. అయితే ఈ సినిమా కొన్ని సన్నివేశాలు కోసం ఏకంగా 1970 కాలానికే యూనిట్ వెళ్లబోతుంది. నాటి కాలాన్ని తలపించేలా అద్భుతమైన సెట్ ని మైసూర్ లో నిర్మిస్తున్నారు. అందుకోసం ప్రత్యేకంగా ఆర్ట్ వర్క్ టీమ్ ని దించారని కథనాలొచ్చాయి. అక్కడ కీలక మైన సన్నివేశాల్ని...యాక్షన్ సీక్వెన్స్ ని చిత్రీకరించడానికి ఆ సెట్ ని వినియోగిస్తున్నారు. అలాగే 1970 కాలానికి చెందిన వాహనాల్ని డిజైన్ చేయడం ఇంట్రెస్టింగ్. యాక్షన్ సన్నివేశాల్లో వీటిని హైలైట్ చేయనున్నారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989